జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 13 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 127 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:59 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఐదు మున్సిపాలిటీలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

న్యూఢిల్లీ,జులై 12(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాల్లోని నగరాలకు వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు ప్రకటించింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని అయిదు మున్సిపల్ కార్పొరేషన్లకు అవార్డులు దక్కాయి. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, గుంటూరు నగరాలు ఆ పురస్కారాలు దక్కించుకున్నాయి. జాతీయ స్థాయిలో

మిగతా1 2లో..

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి

భద్రాచలం,జూలై12(ప్రజాజ్యోతి): భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. శనివారం ఉదయానికి నీటిమట్టం 40.5 అడుగులకు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు శబరి నది ఉధృతి వల్ల గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. రెండు రోజుల క్రితం 23 అడుగులు

మిగతా 2లో..




# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

## చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్

హైదరాబాద్,జూలై12(ప్రజాజ్యోతి): న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం

మిగతా 2 లో..




## ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు


- రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం
- మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టి
- యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం
- ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ మహేంద్రదేవ్‌తో భేటీలో సిఎం
- సిజెఐ గవాయ్‌తో మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్,జులై 12(ప్రజాజ్యోతి): వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందని, రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించు కున్నప్పుడే.. అభివృద్ధి సాధ్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

మిగతా 2 లో..

## ఓట్లు దండుకొనే ప్రయత్నం

- బీసీలను మరోమారు మోసం చేస్తున్న రేవంత్
- రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా ఆర్డినెన్స్ చెల్లదు
- ఎన్నికలు త్వరగా ముగించాలనే ఆర్డినెన్స్ ప్రతిపాదన
- బీజేపీ ఎంపి లక్ష్మణ్ విమర్శలు



న్యూఢిల్లీ,జూలై12(ప్రజాజ్యోతి): బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. శనివారం ఢిల్లీలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ

మిగతా 12 లో..

## సెకన్ పాటు ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు

- ప్రమాదం వెనక ఎలాంటి కుట్రకోణం లేదు
- పక్షి ఢీకొన్న ఆనవాళ్లు అసలే లేవు
- ఎయిరిండియా ప్రమాదంపై 15పేజీల ప్రాథమిక నివేదిక



న్యూఢిల్లీ,జూలై12(ప్రజాజ్యోతి): అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత

మిగతా 2 లో..

## వాణిజ్య పంటలతో లాభాలు గడించాలి

### రైతులకు మంత్రి తుమ్మల సూచనలు

ఖమ్మం,జులై 12(ప్రజాజ్యోతి): ఆదాయం వచ్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ప్రధానంగా వాణిజ్య పంటలతో లాభాలు గడించాలని అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురంలో నిర్వహించిన

మిగతా 12 లో..

## కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

### మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

సిద్దిపేట,జులై 12(ప్రజాజ్యోతి): కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కావాలనే పదేపదే కాళేశ్వరం కూలిపోయిందని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటిని

మిగతా 2 లో..



## కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచారార్భాటం

- స్కూటీలు, పెళ్లికి లక్ష నగదు, తులం బంగారం ఏవీ
- ప్రభుత్వంపై బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవత విమర్శలు

రంగారెడ్డి,జూలై12(ప్రజాజ్యోతి): ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు.ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో

మిగతా 2 లో..

# భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి

## ప్రాజెక్టుల సత్వరపూర్తికి చర్యలు

- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం
- సీతారామ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల
- మోటర్‌కు స్విచ్‌ఆన్ చేసిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,జులై 12(ప్రజాజ్యోతి): గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలోని సాగర్ ఆయకట్టుకు తరలించేందుకు శనివారం సీతారామ ప్రాజెక్టులో భాగంగా అశ్వాపురం మండలం కొత్తూరు వద్ద ఏర్పాటు-చేసిన ఎత్తిపోతల నుంచి ఒక మోటారు ఆన్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటపడి సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలను తరలించే పనులను పూర్తిచేశారు. ప్రస్తుతం గోదావరికి వరద ఉధృతంగా వస్తోంది. మరో వైపు పాలేరు వద్ద అండర్ టన్నెల్ గత ఏడాది కూలిపోయింది.. దీంతో సాగర్ జలాలు ఖమ్మం జిల్లాలోని పంటపొలాలకు విడుదల చేయలేని పరిస్థితి నెలకొంది. మరో పదిరోజులు వరకు నీరు రాని పరిస్థితి. దీనివల్ల తల్లాడ, కల్లూరు మేజర్ల కింద పొలాలు ఎండిపోతున్నాయి.. దీనిని దృష్టిలో పెట్టుకొని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మిగతా 2 లో..





## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్,జులై 12(ప్రజాజ్యోతి): తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు-పూర్తి చేశారు. ఆదివారం

మిగతా 12 లో..



## కోల్‌కతాలో మరో దారుణం

### ఐఐఎం విద్యార్థినిపై అత్యాచరాం

కోల్‌కతా,జులై 12(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. రోజుకో ఘటన వెలుగులోకి వస్తుంది. కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థినిపై మరో విద్యార్థి అత్యాచారం చేశాడు. ఓ విద్యార్థిని మానసికంగా కృంగిపోవడంతో ఆమె స్నేహితుడు కౌన్సిలింగ్ ఇస్తానని రమ్మని కబురు

మిగతా 2 లో..

## బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించాలి

### భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్

హైదరాబాద్,జులై 12(ప్రజాజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చూస్తుంటే బీసీలను మోసం చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆర్డినెన్స్ తీసుకురాకుండానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినట్లు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని

మిగతా 2 లో..

## శ్రీశైలం దారిలో భారీగా ట్రాఫిక్ జామ్

### 12 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు



హైదరాబాద్,జులై 12(ప్రజాజ్యోతి): వారాంతపు వరుస సెలవులు రావడం.. దానికి తోడు శ్రీశైలం డ్యాం గేట్లు- ఎత్తడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు, సందర్శకుల తాకిడి ఎక్కువైంది. దీంతో హైదరాబాద్, శ్రీశైలం రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు చీమల బారులు తీరినట్లుగా రోడ్డుపై నిలిచిపోయాయి. శనివారం శ్రీశైలం వెళ్లే దారిలో దోమలపెంట నుంచి సున్నిపెంట వరకు 12 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. 3 గంటలకు పైగా వాహనాలన్నీ రోడ్లపై నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నల్లమల అడవి మార్గంలో రోడ్లపై కిలోమీటర్ల మేర వేల వాహనాలు నిలిచిపోవడంతో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీశైలానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గేట్లను ఎత్తడంతో డ్యాం సందర్శకులకు ఆకర్షనీయంగా కనువిందు చేస్తోంది. నల్లమల ప్రకృతి అందాలు, డ్యాంను చూడటంతో పాటు- శ్రీశైల ఆలయ దర్శనం కోసం భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వేల వాహనాలు రోడ్లపైన బారులు తీరాయి. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు మరింత సమయం పట్టనుందని పోలీసులు తెలిపారు. శ్రీశైలం జలాశయానికి ఇన్ ఎ÷-లో తగ్గడంతో శనివారం మూడు గేట్లను మూసేశారు అధికారులు. ప్రస్తుతం ఒక గేటు- ద్వారా 4,497 క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్ కు చేరుతోంది.

సుంకేసుల, జూరాల నుంచి 1,37,635 క్యూసెక్కుల ఇనో వస్తుంది. జూలై నెలలోని శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి.. డ్యామ్ పూర్తి స్థాయిలో నిండింది.

# సంపాదకీయం

## ఉచిత పథకాలు ఎవడబ్బ సొమ్ము !

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్న పాలకుల ధోరణి కారణంగా ..ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. ఉచిత పథకాలే అభివృద్ధి అన్నచందంగా పాలన సాగుతోంది. అభివృద్ధి పక్కకుపోయింది. కేవలం పందేరాలు కొనసాగుతున్నాయి. విద్య,వైద్యరంగాలను విస్మరించారు. మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదు. రోడ్ల విస్తరణ కానరావడం లేదు. దోమల నిర్మూలన అటకెక్కింది. పారిశుద్ధ్యం పడకేసింది.గ్రామాల్లో ఆర్థిక కార్యకాలాపాలు సాగడం లేదు. ఈ క్రమంలో కొత్తకొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు చాటుకుంటున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేస్తున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెడుతున్నారు. ఉచిత విద్యుత్, కిలో రూపాయికే సన్న బియ్యం, ఉచిత బస్సు, ఇంటింటికీ పెన్షన్లు వంటి పథకాల జోరు కొనసాగుతోంది. వీటికి తోడు కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇవన్నీ అమలు చేయడానికి అప్పులు చేయడం, వడ్డీలకు మళ్లీ అప్పులు చేయడం, వివిధ రకాల్లో పన్నులు వడ్డించడం అలవాటయ్యింది. ఆదాయం పెంచే శాఖలపై అదేపనిగా సమీక్షలు చేయడం చేస్తున్నారు. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయడం లేదు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం ద్వారా తమను తాము గప్ప పాలకులుగా భావిస్తున్నారు. ఇప్పుడు ఖర్చు పెడుతున్న ప్రతిపైసా వీరి జేబులోంచి తీయడం లేదు. కనీసం ఒక్క రూపాయి కూడా ఇందులో కలపడంలేదు. రైతుభరోసా కావచ్చు...రుణమాఫీ కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలే అని గుర్తించాలి. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఇలాంటి పథకాల వల్ల ఆర్థిక దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలకు ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నామనుకుంటున్న కాంగ్రెస్, కూటమి పాలకులు కళ్లు తెరవాలి. పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ అధికారాన్ని గుప్పిట్లో ఉంచుకుని చేస్తున్న యత్నాలు విరమించుకోవాలి. ఉచిత పథకాలపై నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఇద్దరు సిఎంలు వాటిని ఆపాలని ప్రయత్నించడం లేదు సరికదా అదేదో మహత్కార్యం చేసినట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై కత్తెర వేయాలి. డబ్బుల పంపిణీని ఆపాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగిస్తున్న ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతుల రుణ మాఫీలు, ఉచిత్ గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల కారణంగా తెలంగాన అప్పుల్లో కూరుకుపోయింది. వీటిగురించి గొప్పలు చెప్పడం మానుకోవాలి. పథకాలు ఎంతమంచివైనా అర్హులకు సాయం అందించడంలో తప్పు లేదు. కానీ దుబారా పథకాలను కొనసాగిస్తే ప్రజలు ఊరికే వచ్చిన వాటిని తింటారు. తరవాత తిట్టడానికి కూడా వెనకాడరు. విపక్షాలు కూడా ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టాలని కోరాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యతులు కాగలరు. రూపాయికి కిలో సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రైతుభరోసా, ఉచిత బస్సు వంటి పథకాలు ఇలా ఒక్కోటి చెప్పుకుంటూ పోతే..ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్క గట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగుపడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరి పాలన అందించిన వారం అవుతాం. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా ఇంకా పేదలు అంటూ పాలన చేయడం సరికాదు. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకు నేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు.

## కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచారార్భాటం

మొదటిపేజీ తరువాయి..

విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ-లు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు. రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## సెకన్ పాటు ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు

మొదటిపేజీ తరువాయి..

సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు- చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది. జూన్ 12న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 270 మంది మరణించారు. దుర్ఘటన జరిగి శనివారానికి సరిగ్గా నెల రోజులైంది. దీంతో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు- మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది.

# భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి..

చొరవతో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీతారామ ప్రాజెక్టు కింద కొత్తూరు వద్ద ఏర్పాటు- చేసిన మోటార్లలో ఒక దానిని శనివారం ఆన్ చేశారు. దీనివల్ల గోదావరి జలాలు ఏన్కూరు వద్ద సాగర్ కాలువలో ప్రవేశించి తల్లాడ, కల్లూరు మేజర్ల కింద ఉన్న సుమారు 30వేల ఎకరాల్లో ఉన్న వరిపంటను రక్షించేందుకు అవకాశం ఉంది. సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోయినప్పటికీ అవకాశం ఉన్న మేరకు మోటార్లు బిగించి ఖమ్మం జిల్లా రైతును ఆదుకోవడంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి అభినందనీయమని రైతులు తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ - పునరావాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా గడువులోగా పనులు పూర్తికావడం లేదన్నారు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించేందుకు భూ యజమానులు తదితరులతో సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస ప్రక్రియను పారదర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉంటు-ంది. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు- చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది.జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి ఆటంకంగా మారిన సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.

## ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

మొదటిపేజీ తరువాయి..

ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్రదేవ్ శనివారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు సీఎం వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా సారించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, మూడు రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ఆందోళన వ్యక్తం చేశారు. అధికశాతం వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఇలాంటి విధానం ద్వారానే, సమాఖ్య వ్యవస్థ బలోపేతమవుతుందని, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతోపాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్ట్రానికి కంపెనీలు వస్తాయి. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్, ఆర్ఆర్ఆర్‌ను ఔటర్‌తో అనుసంధానిస్తూ రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పర్యటనలో ఉన్న సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి అభినందించారు.

# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

మొదటిపేజీ తరువాయి..

ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ- తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.



# ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా బాసర అభివృద్ధి

### మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్,జులై 12(ప్రజాజ్యోతి): త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర పుణ్యక్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిర్మల్ జిల్లా బాసరలో శనివారం పర్యటించి.. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు ట్రిబుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.అనంతరం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు స్వాగతం పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆపై టిటిడి ఆధ్వర్యంలో రూ.9.30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే రూ.3.48 కోట్లతో నిర్మించిన కార్యనిర్వాహణ అధికారి (ఈవో) కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. మీడియా సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.., బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామని, భక్తుల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, ఇతర వసతుల కోసం రూ.40 లక్షలు, అదనంగా రూ.1 కోటి మంజూరయ్యాయని పేర్కొన్నారు. వ్యాస మహర్షి తపస్సు చేసిన ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు బాసరకు వస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు. ఈ యేడాది సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రానున్న కృష్ణా, గోదావరి పుష్కరాల కోసం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు, భద్రతా ఏర్పాట్లకు నిధుల కేటాయింపుతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆలయానికి రెగ్యులర్ ఈఓ ను, అవసరమైన సిబ్బందిని నియమించనున్నట్టు వెల్లడించారు. గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. బాసర పుణ్యక్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు భరోసా, సన్నబియ్యం, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. విద్యా రంగంలో పురోగతికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల ప్రభుత్వ ఉపాధ్యాయులని నియమించామని వెల్లడించారు. కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగ భద్రత, మినిమమ్ వేజెస్ అందించేలా చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు.విద్య, ఉపాధి, వైద్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. బాసర ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## ఐదు మున్సిపాలిటీలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

మొదటిపేజీ తరువాయి..

స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డును విశాఖ నగరం సొంతం చేసుకుంది. రాష్ట్ర స్థాయిలో మినిస్టీరియల్ అవార్డుకు రాజమండ్రి ఎంపికైంది. స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు ఎంపికయ్యాయి. రాష్ట్రంలోని ప్రధాన నగరాలు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులకు ఎంపిక కావడంపై ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు చేపట్టిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల కారణంగానే ఈ అవార్డులు దక్కాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృషి చేసిన అధికారులు, పారిశుద్ధ సిబ్బంది, సహకరించిన ప్రజలకు పట్టాభి అభినందనలు తెలిపారు.

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి

మొదటిపేజీ తరువాయి..

ఉన్న గోదావరి ప్రవాహం.. నేడు 40.5 అడుగులకు చేరింది. దీంతో స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు- వరదనీటిలో మునిగిపోయాయి. దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. సీత వాగు వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ వారి విగ్రహం వరద నీటిలో మునిగిపోయింది. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు.

## కోల్‌కతాలో మరో దారుణం

మొదటిపేజీ తరువాయి..

పంపాడు. విద్యార్థిని బాయ్స్ హాస్టల్‌కు వెళ్లిన తరువాత మత్తు మందు కలిపిన కూల్ డ్రింక్ ఆమెకు స్నేహితుడు ఇచ్చాడు. ఆమె స్పృహ కోల్పోయిన తరువాత ఆమెపై అతడు అత్యాచారం చేశారు. ఆమెకు స్పృహ వచ్చిన తరువాత తనపై అఘాయిత్యం జరిగిందని తెలుసుకొని అతడిని ప్రశ్నించింది. ఈ విషయం బయట చెబితే చంపేస్తానని బెదిరించాడు. వెంటనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోల్‌కతాలోని ఓ జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. నెల రోజుల క్రితం న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన విషయం విదితమే.

## బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించాలి

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యానించారు. ఇందులో సాధ్యాసాధ్యాలను పరిశీలించడం లేదని అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎప్పుడూ ఇచ్చిన మాట మీద నిలబడలేదన్నారు. బీసీ రిజర్వేషన్లకు మతపరమైన అంశాన్ని జోడించారు. మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగం, సుప్రీం కోర్టు అంగీకరించవు. శాసనసభ సమావేశాలు ఏర్పాటు- చేసి.. బీసీ రిజర్వేషన్ ఏ విధంగా అమలుచేస్తారో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా.. బీసీలకు అన్యాయం జరగకుండా.. ఇచ్చిన మాటకు కట్టు-బడి ఉండాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

## కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగించకుండా పక్కన పెట్టారని అన్నారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయని అన్నారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం



కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం





- బాసర ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు
- 100 గదుల ధార్మిక వసతి గృహాలను ప్రారంభించిన మంత్రులు
- ఈ సంవత్సరం సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు
- రానున్న గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు
- మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 12, (ప్రజాజ్యోతి) :** త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర క్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బాసరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు త్రిబుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగత పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. టిటిడి ఆధ్వర్యంలో రూ.9.30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే రూ.3.48 కోట్లతో నిర్మించిన కార్యనిర్వాహణ అధికారి కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామని, భక్తుల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, ఇతర వసతుల కోసం రూ.40 లక్షలు, అదనంగా రూ.1 కోటి మంజూరయ్యాయని పేర్కొన్నారు. వ్యాస మహర్షి తపస్సు చేసిన ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు బాసరకు వస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు. ఈ సంవత్సరం సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రానున్న కృష్ణా, గోదావరి పుష్కరాల కోసం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు, భద్రతా ఏర్పాట్లకు నిధుల కేటాయింపుతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆలయానికి రెగ్యులర్ ఈవోను, అవసరమైన సిబ్బందిని నియమించనున్నట్టు వెల్లడించారు. గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు భరోసా, సన్నబియ్యం, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. విద్యా రంగంలో పురోగతికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల ప్రభుత్వ ఉపాధ్యాయులని నియమించామని వెల్లడించారు. కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగ భద్రత, మినిమమ్ వేజెస్ అందించేలా చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. విద్య, ఉపాధి, వైద్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. బాసర ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మవారి దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడం, శాస్త్రీయ వాస్తు ప్రమాణాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం జరగడం, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన క్యూలైన్ కాంప్లెక్స్, మరిన్ని వసతి గృహాలు నిర్మించడం, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను విస్తరించడం ప్రణాళికలో భాగంగా ఉన్నాయని చెప్పారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పచ్చదనం పెంపొందింపు, పుష్కరిణి పునరుద్ధరణ, సౌర విద్యుత్ ఆధారిత విద్యుత్ వ్యవస్థ, సాంకేతికత వినియోగంతో సీసీ కెమెరాలు, డిజిటల్ డిస్ప్లేలు, ధార్మిక విద్య ప్రదర్శనలు వంటి ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, పండితులు, పురోహితుల సూచనలతో సమన్వయం చేస్తూ ఈ అభివృద్ధిని సమగ్రంగా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐఐటిని అభివృద్ధి చేస్తాం

- ఐఐఐటీలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా అందుబాటులోకి తీసుకువస్తాము.
- యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తాము
- రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 12, (ప్రజాజ్యోతి) :** బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ)ని మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం ఆమె బాసర పర్యటన సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధిపై ఆర్జీయూకేటీలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. బాసర ఐఐఐటీలో విద్యార్థులకు ఉత్తమ వసతులు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా విధానాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఈ యూనివర్సిటీ ప్రతిష్ఠను పెంచుతున్నారని తెలిపారు. యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, బోధన, బోధనేతర అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ.3.20 లక్షల వ్యయంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం కానుందని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నాగేశ్, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్జీయూకేటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్‌డీ మురళీ దర్శన్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు కల నెరవేరేదెప్పుడో?




**బోథ్, జూలై 12 (ప్రజా జ్యోతి) :** దేశంలో ఉన్నత విద్యాసంస్థల స్థాపనకు అనువైన ప్రాంతాల అధ్యయనానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నియమించిన ప్రొఫెసర్ల కమిటీ ఆదిలాబాద్ ప్రాంతంలో ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు అనువైన అవకాశాలు పూర్తి స్థాయిలో ఉన్నట్లు ప్రకటించిన కూడా దశాబ్దాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు కాకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని పాత పది జిల్లాల్లో యూనివర్సిటీ లేని ఏకైక జిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిలిచింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహజసిద్ధ ప్రకృతి వనరులకు, అడవులకు, భిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రసిద్ధి. సింగరేణి బొగ్గు గనులు, సున్నపురాయి, కాగితపు పరిశ్రమ, మాంగనీస్ గనులు విస్తరించాయి. పెన్ గంగా, గోదావరి, ప్రాణహిత, పెద్దవాగు నదులున్నాయి. మూడు కాలాల్లో నమోదయ్యే భిన్నమైన వాతావరణ స్థితిగతులు పరిశోధనలకు నెలవు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కల్గిన చదువుల తల్లి సరస్వతి దేవి కొలువైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం లేకపోవడంతో ఈ ప్రాంత వాసులు ఉన్నత చదువుల కోసం అష్టకష్టాల నడుమ ఉమ్మడి జిల్లాను దాటి వేరే జిల్లాలకు వెళ్తున్నారు. మరికొంత మంది ఆర్థికభారం, దూరభారం వల్ల మధ్యలోనే చదువులకు స్వస్తి పలుకుతున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాలలో అంబేద్కర్ విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రాలు, దూర విద్యాకేంద్రాల ద్వారా పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయే తప్పితే పూర్తిస్థాయి పీజీ కోర్సుల కళాశాలలు లేకపోవడం ఉన్నత చదువుకు ప్రతికూలంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులకు ఉన్నత చదువులకే కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

**చేజారిన గిరిజన వర్సిటీ :** అత్యంత వెనుకబడిన జిల్లాగా పేరున్న ఉమ్మడి జిల్లాల్లో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉండడం, సుమారు మూడు లక్షల యాభై వేలకు పైగా గిరిజనులు ఉండడం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భౌగోళికంగా మహారాష్ట్ర, ఛత్తీషగఢ్ లతో సరిహద్దును పంచుకోవడం, జిల్లా గుండా జాతీయరహదారి 44 తో పాటు ఇతర రహదారులు వెళ్లడం, దక్షిణ మధ్య రైల్వే లైన్ జిల్లా నుండి వెళ్లడం, యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూములు ఉన్నప్పటికీ గిరిజన విశ్వవిద్యాలయం జిల్లాలో ఏర్పాటు చేయించడంలో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2008 లో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అదే సంవత్సరం నవంబర్ 17 న జీవో 797 ను విడుదల చేసింది. అప్పట్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు 2011 ఆగస్టు 27 న జీవో 783 ని జారీ చేసింది. దీంతో జిల్లా, ఐటీడీఏ అధికార యంత్రాంగం ఉట్నూర్ లో యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూమిని గుర్తించింది. ఆతర్వాత జరిగిన పరిణామాల వల్ల ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు కావాల్సిన యూనివర్సిటీ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ములుగు జిల్లాకు తరలించుకుపోయారు. ఉట్నూర్ లో ఏర్పాటు కావాల్సిన గిరిజన విశ్వవిద్యాలయంను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే ములుగు జిల్లాకు తరలిపోయిందని గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఉద్యమాలు చేసినా ఈ ప్రాంత ఆదివాసీ, గిరిజన సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పీజీ కాలేజీ మూసివేత, ఊసేలేని ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు :** శ్యామ్ పిట్రోడా నేతృత్వంలోని నాలెడ్జ్ కమిషన్ సిఫార్సుల మేరకు ప్రతి జిల్లాలో విశ్వవిద్యాలయలు ఏర్పాటు చేయాలని గతంలో కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణాన్ని ఎంపిక చేశారు. దీనికి కారణం అప్పటికే కాకతీయ యూనివర్సిటీ కి అనుబంధంగా పీజీ కళాశాల భవనం ఉండటం, సుమారు 25 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్న ఈ భవనంలో వసతులు, సౌకర్యాలకు కోదవలేకపోవడం సమీపంలో మరింత ప్రభుత్వ స్థలం ఉండటం వలన యూనివర్సిటీ ని ఏర్పాటు చేయవచ్చని భావించి మొదటి విడతగా 55 కోట్లు నిధులను కేటాయించారు. అప్పటి ప్రభుత్వ సిఫార్సుతో శ్రీ. జ్ఞాన సరస్వతి అమ్మవారి పేరుతో సరస్వతి విశ్వవిద్యాలయం అని పేరును సైతం ప్రకటించారు. కానీ ఆ సమయంలో రాష్ట్ర విభజన జరగడంతో యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన అర్ధాంతరంగా నిలిచిపోయింది. సుమారు రెండు దశాబ్దాల పాటు నిర్మల్ కేంద్రంగా నడిచిన కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ప్రభుత్వ పీజీ కాలేజీ సైతం ప్రస్తుతం మూతపడింది. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఒకే ఒక పీజీ సెంటర్ కూడా మూతపడింది.

**అటకెక్కిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు జీవో**

**హైదరాబాద్ జేఎన్ :** టీయూ కు అనుబంధంగా ఆదిలాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు గత ప్రభుత్వం జీవో నంబర్ 67 ను విడుదల చేసింది. కళాశాల ఏర్పాటు అవుతుందన్న తరుణంలో స్థల సేకరణ జరగక అది మరుగున పడింది. అ తర్వాత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కళాశాల ఏర్పాటు ప్రతిపాదన మరుగునపడిపోయింది.

**యూనివర్సిటీ ఏర్పాటు డిమాండ్ కు పెరుగుతున్న మద్దతు :** నిర్మల్ కు చెందిన విద్యావేత్త, సామాజిక కార్యకర్త నంగే శ్రీనివాస్ శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితిని ఏర్పాటు చేసి గత కొన్నేళ్లుగా సరస్వతీ విశ్వవిద్యాలయం పేరుతో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ క్రమంలో ఆయన ఇప్పటికే పలుమార్లు ఉన్నత అధికారులను, కేంద్ర, రాష్ట్ర ప్రజా ప్రతినిధులను కలిసి యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ఇటీవలే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రముఖ పత్రిక ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకత పై విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నేతలతో చర్చా వేదిక ను నిర్వహించింది. ఈ చర్చా వేదికలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో యూనివర్సిటీ ఏర్పాటు కావాల్సిందే అని తెలిపారు. చర్చా వేదిక అనంతరం విద్యావేత్త, సామాజిక కార్యకర్త బద్దం పురుషోత్తం రెడ్డి సారథ్యంలో యూనివర్సిటీ సాధన జేఏసీ ని ఏర్పాటు చేసింది. వీరు త్వరలోనే తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన మాజీ ఎంపీ సోయం

**ఆదిలాబాద్ బ్యూరో జులై 12, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం దంతన్ పల్లి గ్రామం లో ఇందిరమ్మ పనులను పరిశీ లించిన ఆదిలాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బా పూరావు మాట్లాడుతూ ప్రజా పాలనలో పెద ప్రజల కోసం రా ష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తు న్నారని ప్రతి ఒక్కోరికి ఇందిర మ్మ ఇళ్లు వస్తుందని అన్నారు. ఆయన వెంట టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహ మ్మద్ ముబీన్, దోసండ్ల రాజే ష్, ఇందిరమ్మ లబ్ధిదారులు పా ల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలనూ సందర్శించిన టిఎజీయస్ డివైయాఫ్ఐ, సిఐటి యుజప్రజా సంఘాల నాయకులు

- విద్యార్థుల ఎదుర్కొంటన్న సమస్యలను తెలుసుకున్న ప్రజా సంఘాల నాయకులు




**వాంకిడి,జులై 12( ప్రజా జ్యోతి) :** తిర్యాణి మండలంలోని గిన్నేదరి ఆశ్రమ బాలికల పాఠశాల నీ టిఏ జి ఎస్ . డివై ఎఫ్ ఐ . సిఐటియు . జిల్లా నాయకులు సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది .ఈ సందర్భంగా టిఏ జి ఎస్ జిల్లా అధ్యక్షులు కొరెంగా మాలా శ్రీ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేయాలి అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లడుతూ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా చదువుకోని 10వ తరగతిలో మంచి మార్కులు, ర్యాంకులు సాధించాలని జిల్లాను మంచిర్యాంకుతో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండే విధంగా చూడాలి అన్నారు. టిఏ జిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని విద్యార్థులందరు పరిశుభ్రత పాటించాలి అన్నారు .49 జీవోను విద్యార్థులకు వివరించారు గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలనుతెలుసుకున్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జె.రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అనేక సమస్యలకు ఉన్నాయి వాటిని ప్రభుత్వాలు పరిష్కరించడంలో లో పూర్తిగా విఫలం అయ్యాయి అన్నారు. గత సంవత్సరం కుమురం భీం జిల్లాలో ఐదుగురు విద్యార్థులు అనారోగ్య కారణాలతో మరణించడం జరిగిందనీ ఇప్పటివరకు ప్రభుత్వం తరపునుండి ఎలాంటి సహాయం ,ప్రయోజనాలు అందలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఏజియస్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు మాలా శ్రీ, ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గేడం టికానంద్ , గౌడిసెల కార్తీక్, సీఐటియు జిల్లా అధ్యక్షులు జె .రాజేందర్ మరియు డిప్యూటీ వార్డెన్ విజయశాంతి , విద్యార్థులు పాల్గొనరు.

## ముధోల్ మాజీ ఎంపీపీనీ పరామర్శించిన ఆదిలాబాద్ ఎం పీ జి. నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 12, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్, ముదోల్ శాస నసభ్యులు, రామారావు పటేల్ తో కలిసి శనివారం ముదోల్ మండలం మాజీ ఎంపీపీ నర్స గౌడ్ ని పరామర్శించారు. న ర్సాగౌడ్ కి ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగింది. అయితే తరో డ గ్రామంలో ఆయన నివాసా నికి వెళ్లి కలిసి పరామ ర్శించా రు. వారితో రాష్ట్ర బిజెపి కౌన్సి ల్ మెంబర్ తాటిపల్లి రాజు, సీ నియర్ నాయకులు గాదె శంక ర్, స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## చట్టం ద్వారా సమాచారం సేకరించి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- ఆర్టిఐ ద్వారా అక్రమ దందాల కు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- ఆర్టిఐ సమాచారంతో బ్లాక్మెయి లింగ్ దందాలపై ప్రత్యేక దృష్టి
- ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటును దుర్వినియోగ పరిస్తే కే సులు నమోదు
- సమాచారంతో బ్లాక్మెయిలింగ్ దందా
- బ్లాక్ మెయిలింగ్ దందాల ని ర్మూలనకు ప్రత్యేక బృందం ఏ ర్పాటు
- ఇదివరకే ఆదిలాబాద్ పట్టణం లో రెండు కేసులు నమోదు
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో జులై 12, (ప్రజాజ్యోతి) :** సమాచార హక్కు చట్టం ప్రతి ష్టాత్మకంగా ప్రజలు ప్రతి ఒక్క రికి సమాచారం అందించ డాని కి రూపొందించబడిన చట్టం దీ నిని అడ్డుగా పెట్టుకొని కొందరు దందాలకు పాల్పడుతున్నారని జిల్లా పోలీస్ యంత్రాంగం వారి పై కఠిన చర్యలతో అడ్డుకునే దిశగా జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలి యజేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడ్డ ఇదివరకే ఆదిలా బాద్ పట్టణంలో రెండు కేసు లు నమోదైనట్టు అందులో శని వారం నమోదైన కేసులో సోమ రవి, డివిఆర్ ఆంజనేయులు లపై కేసు నమోదు అయిన వి షయం అదే విధంగా ఆదిలా బాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రైవేట్ స్కూలు లో బ్లాక్మెయిలింగ్ దందాలకు పాల్ప డిన షేక్ యూసఫ్, ఎండి అర్ష ద్, షేక్ సమద్ ముగ్గురిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టిన ట్టు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు, అధికారులకు ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమై న చర్యలు చేపడుతున్నట్లు తె లిపారు. బ్లాక్ మెయిల్ దందా ల బాధితులకు జిల్లా పోలీసు యంత్రాంగం సహాయ సహకా రాలు అందిస్తుందని హామీ ఇ చ్చారు. ఆర్టిఐ సమాచారం అ త్యధికంగా సేకరించిన వారిపై ప్రత్యేక బృందం ద్వారా పర్య వేక్షించడం జరుగుతుందని తె లిపారు. దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. బ్లాక్మెయిల్ బాధితులు, ఎక్స్టార్షన్ బాధితులు, అనవసరంగా డబ్బులు ఇచ్చి నవారు జిల్లా పోలీస్ యంత్రాంగాన్నిసంప్రదించాలని పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇస్తూ, నిందితులపై తగు చర్యలను తీసుకుంటుందని తెలిపారు.

## ఘనంగా ఎల్లమ్మతల్లి పట్నాల జోగు తిరిగే కార్యక్రమం



**ఆదిలాబాద్ బ్యూరో జులై 12, (ప్రజా జ్యోతి) :** బట్టి సావర్గాం గౌడ గీత కర్మిక సంఘం, దుబ్బగూడ గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్ల మ్మ పట్నాలు కార్యక్రమాన్ని గత మూడు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో జోగు తిరగడం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. రే ణుక ఎల్లమ్మ విగ్రహానికి సాంప్ర దాయ పూజలు నిర్వహించి ఎ ల్లమ్మ ఒగ్గు కళాకారులు నృత్యాలు చేస్తూ ఎల్లమ్మ కథను వినిపించారు. పూజాది కార్యక్ర మాల్లో శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ మన చారిత్రక సంప్ర దాయాలను తెలుసుకోవడం తో పాటు వాటిని ఆచరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతరించి పోతున్న ఎల్ల మ్మ ఒగ్గు కథలు, జానపద కళ లకు జీవం పోసేలా ఆధ్యాత్మి కతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఏంటో ఆనందంగా ఉందన్నారు.అమ్మ వారి కరుణా కటాక్షాలతో ప్రజ లంతా సుఖసంతోషాలతో ఉం డాలని ఆకాంక్షించారు. అనం తరం ఎల్లమ్మ పట్నాల నిర్వా హకులు మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీన అమ్మవారికి గం గా స్నానంతో ప్రారంభమై, 11, 12 తేదీల్లో జోగు తిరగడం, ఆ దివారం పోచమ్మ బోనాలు, సో మవారం జోగు తిరగడం, పుట్ట దని లంద ఎల్లమ్మ బోనాలు గుడికి చేరడం జరుగుతుంద న్నారు. 15 వ తేదీన దుబ్బ గూడ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పెద్ద పట్నాం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్ల మ్మ మునిరాజు కళ్యాణం నిర్వహించడం జరుగు తుందన్నా రు. భక్తులు పెద్ద ఎత్తున హాజ రు కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో నాగరాజ్ గౌడ్, దేవేం దర్ గౌడ్, సాయి చైతన్య గౌడ్, నరేష్ గౌడ్, రమేష్ గౌడ్ ఆది లాబాద్ గౌడ కులస్థులు పాల్గొ న్నారు.

## నర్వలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**నర్వ జులై 12 ( ప్రజా జ్యోతి)** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బిజెపి జిల్లా నాయకులు వావిళ్ళ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కేకును కోసి స్వీట్లు పంచుకున్నారు,బాణాసంచా పేల్చుతూ బండి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వావిళ్ళ రవికుమార్ రెడ్డి, బిజెపి మండల నాయకులు న్న వెంకటేష్ భూత అద్యక్షులు బండి పేరూరు కిష్టారెడ్డి, నరసింహులు హనుమంత రెడ్డి, రాఘవరెడ్డి,భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెంకటేష్, శ్రీకాంత్, తిరుపతి, శీను, నరసింహ, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వకర్మ చైతన్య పాదయాత్రకు అడ్డాకుల విశ్వబ్రాహ్మణుల స్వాగతం

– స్థానిక సంస్థల ఎన్నికలలో విశ్వకర్మలకు 400 సీట్లు కేటాయించాలి
– విశ్వబ్రాహ్మణుల డిమాండ్లను ప్రభుత్వాలు వెంటనే నెరవేర్చాలి
– విశ్వనాధుల పుష్పగిరి ఆచార్యులు



**అడ్డాకుల. జూలై 12 (ప్రజా జ్యోతి)** విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ విశ్వనాధుల పుష్పగిరి ఆచార్యుల బృందం పలు డిమాండ్లతో చేపట్టిన విశ్వబ్రాహ్మణ చైతన్య పాదయాత్ర జాతీయ రహదారి నుండి అడ్డాకుల మండలంలోకి శనివారం ప్రవేశించగా వారికి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఘనస్వాగతం పలికారు. పాదయాత్ర చేస్తున్న విశ్వనాధుల పుష్పగిరి ఆచారి,గుగ్గిల సతీష్ ఆచారి, బాలనరసింహచారి, రంజిత్ ఆచారి లకు మండల విశ్వబ్రహ్మణులు శాలువాలతో సత్కరించారు. ఈనెల 6న 11మందితో హైదరాబాద్ ఎల్బీనగర్ నుండి మొదలైన పాదయాత్ర ఈనెల 27న బ్రహ్మంగారి మఠం చేరుకుంటుందని ఒక కార్యాచరణలతో భవిష్యత్తు పోరాటాల కోసం యువతను సమాహితం చేసేందుకు ఈ యాత్ర ఒక ప్రేరణగా నిలుస్తుందని, అందవలసిన సంక్షేమ ఫలాలు, రాజకీయ ప్రాధాన్యత విశ్వబ్రాహ్మణులకు దక్కకుండా పోతున్నాయని, తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తే, కులాల వారీగా విశ్వకర్మలకు జనాభా ప్రకారం ఐదు శాతం స్థానిక ఎలక్షన్లో 400 సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పుష్పగిరి ఆచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటాచారి, భాస్కరాచారి, నవీనాచారి, జగదీశ్ ఆచారి, శ్రీధర్ ఆచారి, సతీష్ ఆచారి, శివ ఆచారి, రామాచారి, కురుమూర్తి ఆచారి, తదితరులు ఉన్నారు.

### సంపత్ కుమార్, కుసుమ కుమార్‌కి
## ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జులై 12:** జోగులాంబ గద్వాల జిల్లా లో జమ్మిచేడు హరిత హెూటల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశ కార్యక్రమనికి గద్వాల్ జిల్లాకు విచ్చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి కుసుమకుమార్,కి ఎర్రవల్లి చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.

# అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు బెదిరింపు రాజకీయాలకు పాల్పడటం సిగ్గు చేటు..



**దేవరకద్ర జులై 12 ప్రజా జ్యోతి** అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు బి ఆర్ ఎస్ నాయకులను బెదిరింపు రాజకీయాలకు పాల్పడడం సిగ్గుచేటు విషయమని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. విలేకరుల ముందే చంపుతాం అంటూ బీఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలపై శనివారం ఎస్సై నాగన్నకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు. రాజకీయ విలువలు దిగజారుస్తూ బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులను పరుష పదజాలంతో దూషిస్తూ గుద్దిచంపుతం అంటూ పాత్రికేయుల ముందే బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి బెదిరింపు చర్యలకు పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ తరహా దగా రాజకీయాలు అనుసరించటం కాంగ్రెస్ పార్టీకి కొత్తేం కాదు. ఎందుకంటే దగా అనేది ఆ పార్టీ రాజకీయ డీఎన్ఏలోనే కనిపిస్తుంది. దీని గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మధ్యే కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసుధన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ నాయకులు దేవరకద్ర మండల కేంద్రం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. దానికి కాంగ్రెస్ నాయకులు విమర్శకు ప్రతి విమర్శ చేయాలి కానీ రాజకీయ విలువలను దిగజారుస్తు బెదిరింపులకు పాల్పడితే రాజకీయ భవిష్యత్తు ఉండదని గమనించాలి. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, చల్మా రెడ్డి, పట్టణ అధ్యక్షులు మున్నూరు బాల్ రాజ్, దొబ్బలి ఆంజనేయులు, సత్యం సాగర్, మాజీ సర్పంచ్ లు శ్యామ్ సుందర్ రెడ్డి, కొండా రెడ్డి, భాస్కర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, తిరుపతయ్య, భాస్కర్, కొండా రాఘవేందర్ రెడ్డి, గుంతపల్లి అంజి, కొండల్, రాజు మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు బెదిరింపు రాజకీయాలకు పాల్పడటం సిగ్గు చేటు విలేకరుల ముందే చంపుతాం అంటూ బీఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రాజకీయ విలువలు దిగజారుస్తూ బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. బీఆర్ఎస్ నాయకులను పరుష పదజాలంతో దూషిస్తూ గుద్దిచంపుతం అంటూ పాత్రికేయుల ముందే బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటి బెదిరింపు చర్యలకు పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ తరహా దగా రాజకీయాలు అనుసరించటం కాంగ్రెస్ పార్టీకి కొత్తేం కాదు. ఎందుకంటే దగా అనేది ఆ పార్టీ రాజకీయ డీఎన్ఏలోనే కనిపిస్తుంది. దీని గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మధ్యే కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసుధన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ నాయకులు దేవరకద్ర మండల కేంద్రం లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. దానికి కాంగ్రెస్ నాయకులు విమర్శకు ప్రతి విమర్శ చేయాలి కానీ రాజకీయ విలువలను దిగజారుస్తు బెదిరింపులకు పాల్పడితే రాజకీయ భవిష్యత్తు ఉండదని గమనించాలి. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, చల్మా రెడ్డి, పట్టణ అధ్యక్షులు మున్నూరు బాల్ రాజ్, దొబ్బలి ఆంజనేయులు, సత్యం సాగర్, మాజీ సర్పంచ్ లు శ్యామ్ సుందర్ రెడ్డి, కొండా రెడ్డి, భాస్కర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, తిరుపతయ్య, భాస్కర్, కొండా రాఘవేందర్ రెడ్డి, గుంతపల్లి అంజి, కొండల్, రాజు మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా పథకం 2029 వరకు పొడిగింపు

– అమలు బాధ్యత స్త్రీనిధికి – ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల పరిహారం – రీజనల్ మేనేజర్ మహేందర్ కుమార్



**నాగర్ కర్నూల్ : జులై 12 ప్రజా జ్యోతి** మహిళలు పొదుపు సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలలో ప్రత్యేకతను చాటాలని స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ మహేందర్ కుమార్ అన్నారు. రుణాల ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్న ప్రభుత్వం పొదుపు సంఘాల లోని సభ్యులు మరణిస్తే ఆరుణం సంఘానికి సభ్యులకి భారం కాకూడదన్న ఉద్దేశంతో గత ఆర్థిక సంవత్సరం నుంచి రుణ మరియు ప్రమాద బీమా పథకాలను ప్రవేశపెట్టింది.సభ్యులపై భారం మోపకుండా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తూ బీమా పథకాలను అమలు చేస్తున్నది,దీంతో స్వయం సహాయక సంఘాలలో చేరే మహిళల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయిందని మహిళా శక్తిలో భాగంగా అమలు చేస్తున్న బీమా పథకాలలో లోన్ బీమా పథకం కింద బ్యాంకులింకేజ్ ద్వారా రుణం తీసుకున్న సభ్యురాలు ఏదేని కారణంతో మరణిస్తే రుణ బకాయి నిల్వ (గరిష్టంగా రెండు లక్షల వరకు) సంఘం పొదుపు ఖాతాలో జమ చేస్తుంది.ప్రమాద బీమా పథకంలో సభ్యురాలై ఉండి రుణం ఉన్నా లేకున్నా ప్రమాదవశాత్తు మరణించిన సభ్యురాలి కుటుంబసభ్యులకు 10 లక్షల బీమా ను ప్రభుత్వం అందిస్తుందని జిల్లా పరిధిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో 619 గ్రామ సంఘాలలో 14,669 సంఘాలలో 1,32021 మంది సభ్యులు,పట్టణ పేదరిక నిర్మూలనసంస్థ పరిధిలో 79 సమాఖ్యాల లో 1995 సంఘాలలో 15,960 మంది సభ్యులు ఉండగా వీరందరికీ ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగిస్తూ,దీని అమలను స్త్రీనిధి ద్వారా జరపాలని ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.

**– అమలు తీరు ఇలా:**

రుణ,ప్రమాద బీమాలను ప్రభుత్వం స్త్రీనిది సెర్ఫ్, మెప్మా ద్వారా అమలుపరుస్తుంది.మరణించిన సభ్యురాలి వివరాలను సెర్ఫ్,మెప్మా అధికారులు ఆన్లైన్లో నమోదు చేసి సంఘం తీర్మానం,రుణ స్టేట్మెంట్లు తదితర డాక్యుమెంట్లను అప్లోడ్ చేసి వివిధ దశలలో స్త్రీనిది అధికారులు పరిశీలించి మొత్తం బీమాను సంఘం ఖాతాలోని నామినీ ఖాతాకు జమ చేస్తారని,గత ఆర్థిక సంవత్సరం ప్రమాద బీమా క్లెయిమ్ లు 16 నమోదు కాగా రుణబీమా క్లెయిమ్ లు 117 నమోదయ్యాయని ఇప్పటివరకు రుణబీమా 76 మంది సభ్యుల కుటుంబాలకు 44 లక్షల రూపాయలు,ప్రమాద బీమా పథకం నుండి 11 కుటుంబాలకు,కోటి పది లక్షల రూపాయలు మంజూరు అయ్యాయన్నారు.

**– బీమా పథకాల అమలుకు పటిష్ట చర్యలు :-**

రుణం,ప్రమాద బీమా పథకాలను పటిష్టంగా అమలుపరిచేందుకు నమోదు చేయబడిన అన్ని క్లెయిమ్లను వేగంగా పరిష్కరించి సంఘం,నామిని ఖాతా కు క్లెయిమ్ మొత్తాన్ని జమ చేసేందుకు సెర్ఫ్,మెప్మా అధికారుల సమన్వయంతో అన్ని చర్యలను చేపడుతున్నామని అన్నారు.

**– క్లెములు వెంటనే మంజూరు అయ్యేలా చూస్తా**
**– స్త్రీనిధి రీజినల్ మేనేజర్ మహేంద్ర కుమార్**

ప్రభుత్వం అందిస్తున్న భీమా పథకాలు మరియు స్త్రీనిధి సురక్ష సంఘానికి, సభ్యులకు భరోసాను కల్పిస్తు సెర్ఫ్ ,మెప్మా అధికారులతో కలిసి అన్ని గ్రామ సంఘాలలో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ నిర్ణయం కారణంగా జిల్లాలో కొత్త సభ్యులు మహిళా సంఘాల్లో చేరి రుణాలు పొందేందుకు అధికంగా ముందుకు వస్తున్నారని అన్నారు.

## బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కేటాయించడం రాహుల్ గాంధీ విజయం



**దేవరకద్ర జులై12 ప్రజా జ్యోతి** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించడం రాహుల్ గాంధీ విజయం అని రాష్ట్ర టి పి సి సి ఓబిసి ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. ఆయన శనివారము విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని టీపీసీసీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ టి సీ శ్రీనివాస్ ముదిరాజ్ ఈ సందర్భంగా శనివారం రోజు దేవరకద్రలో ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ తదితర బీసీ నాయకులందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో శనేశ్వర స్వామికి అభిషేఖ పూజలు

– పరమశివునికి మహాన్యాస రుద్రాభిషేకాలు



**నాగర్ కర్నూల్ : జులై 12 ప్రజా జ్యోతి** శ్రీ విశ్వవసు సంవత్సరం ఆషాఢ మాసం కృష్ణ పక్షం శనివారం విదియ బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే తిల తైల అభిషేక, అర్చన, తదియ ప్రత్యేక పూజలు, అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శని వారం విదియ తిథి నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించినా, అభిషేకించినా విశేష పుణ్యఫలతం దక్కుతుందని ఈ మాసంలో శనేశ్వర స్వామిని పూజించినా, ఆరాధించినా విశేష పలితం ఉంటున్నదన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేఖాలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించి జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రోచరణాల మధ్య చేశారని, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు, అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం,తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకరచారి, పుల్లయ్య,వీర శేఖర్,శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ శైలం రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

– ప్రాజెక్టు గేట్లు తెరవడంతో భారీగా తరలివస్తున్న పర్యాటకులు





**నాగర్ కర్నూల్ : జులై 12 ప్రజా జ్యోతి** అమ్రాబాద్‌లోని శ్రీశైలం ప్రధాన రహదారిలోని నల్లమల అటవీ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. శ్రీశైలం జలాశయం గేట్లు తెరవడంతో హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. శని,ఆదివారం రెండు రోజులు సెలవు కావడంతో పర్యాటకుల సంఖ్య మరింత పెరిగింది. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు, ఫారెస్ట్ సిబ్బంది చర్యలు చేపట్టారు.

### రోడ్డు ప్రమాదంలో మరణించిన మహిళ కానిస్టేబుల్
## కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా చెక్ అందజేత





**గద్వాల జూలై12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పోలీసు కుటుంబానికి రూ.16 లక్షల ఆర్థిక భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్‌ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు అందజేశారు.జోగులాంబ గద్వాల్ జిల్లా కే.టి.దొడ్డి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన మహిళా కానిస్టేబుల్ సిహెచ్ శ్రావణి(డబ్ల్యూ పిసి-230),2024 సెప్టెంబర్ 18న జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతిచెందారు.ఈ నేపథ్యంలో, శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా నిధుల కింద రూ.16 లక్షల చెక్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ బాధితురాలి కుటుంబ స్థితిగతులను తెలుసుకొని మాట్లాడుతూ,తమ కుటుంబానికి పోలీస్ శాఖ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాధితురాలి తల్లి శ్రీమతి ఇందిరమ్మ,తండ్రి ఈశ్వరయ్య, ఎ.ఓ సతీష్,నాగమణి,విజయలక్ష్మి పాల్గొన్నారు.

### రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడుని
## సన్మానించిన కొండ ప్రశాంత్ రెడ్డి



**దేవరకద్ర జులై 12 ప్రజా జ్యోతి** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును శనివారము దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుని, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ,, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నేషనల్ కౌన్సిలింగ్ నెంబర్ పద్మజా రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏగ్గని నరసింహులు , జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ కొత్త ఎంపీడీవోగా చిన్నమ్మ



**నాగర్ కర్నూల్ : 12 ప్రజా జ్యోతి** నాగర్కర్నూల్ నూతన ఎంపీడీవోగా చిన్నమ్మ శుక్రవారం బాధ్య తలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఎంపీడీవో చిన్నమ్మను ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాజేశ్వరి, శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్లు రఫిక్, భాగ్యలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ ఇసాక్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు అధిగమించి నా బోరుకు సమీపాన బోరు వేశారు





- ఇదేమని ప్రశ్నిస్తే మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు
- అధికారులు స్పందించి వెంటనే మాకు న్యాయం జరిపించాలి
- బాధిత రైతు మంచాల కేతమ్మ

**పర్వతగిరి, జులై 12 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మంచాల కేతమ్మ భర్త రామకిష్టం(65) తోపాటు, సముద్రాల యాకలక్ష్మి భర్త కుమరస్వామి అను ఇరువురికి మండల పరిధిలోని కల్లెడ శివారు ఆవకుంటా ప్రక్కన వ్యవసాయ భూములు పక్క పక్కనే ఉన్నాయి. మంచాల కేతమ్మ దాదాపు 35 సంవత్సరాల క్రితం తన వ్యవసాయ భూమిలో బోరు వేసి ఆ నీరు ఆధారంగానే ఇప్పటివరకు భూమిలో పంట పండిసుకుంటున్నారు. పక్కనే వ్యవసాయ భూమి ఉన్న సముద్రాల యాకలక్ష్మి తన వ్యవసాయ భూమిలో దూరంలో దాదాపు 25 సంవత్సరాల క్రితం ఒక బోరు వేయించుకొని పంటలు పండించు కుంటున్నారని, మా బోరు ఎండిపోవాలనే దురుద్దేశంతో, ఇటీవల ప్రస్తుతం కేతమ్మ భూమిలో ఉన్న బోరుకు సమీపాన దాదాపు పది మీటర్ల దూరంలో 7/5/ 2025 న యాకలక్ష్మి నూతనంగా బోరు వేస్తున్నారని తెలుసుకొని వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. నా బోరు పక్కన మరో బోరు వేస్తే మా బోరు ఎండిపోయి మాకు కూడా నీరు రాకుండా అవుతుంది. మాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఎందుకు వేశారు అని ప్రశ్నించగా నా రెక్క పట్టి వడి తిప్పుచూ విరగ గొట్టే ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న బోరు బండి డ్రైవరు చూసి ఆపాదని, ఆపిన ఆగకుండా నా భూమి నా ఇష్టం నీ దిక్కు ఉన్నచోట చెప్పుకో అంటూ నన్ను భయభ్రాంతులకు గురి చేశారని రైతు మంచాల కేతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. నేను ప్రభుత్వ పద్ధతుల ప్రకారం మెదులుకుందాం తప్పు ఎవరు చేసినా ప్రభుత్వం శిక్షిస్తుంది అని చెప్పి వెనుతిరిగాను. ఇదే విషయమై స్థానిక తహసిల్దార్ వెంకట స్వామికి ఫిర్యాదు చేయగా వారి సిబ్బంది వచ్చి రెండు బోర్లను పరిశీలించి వెళ్లారు. తన బోరును మూసివేయాలని స్థానిక తహసిల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన దానిని దృష్టిలో పెట్టుకొని హైదరాబాదులో పనిచేస్తున్న నా కుమారుడు యాక లక్ష్మి స్టార్టర్ ను దొంగిలించాడని నెపం మోపారని బాధిత మహిళ రైతు మంచాల కేతమ్మ పేర్కొన్నారు.

అధికారులు స్పందించి వాల్టా చట్ట ప్రకారం బోరుకు మధ్యల ఎంత దూరం నిర్ణయించి కొత్తగా వేసిన సముద్రాల యాకలక్ష్మి బోరును మూసి వేయించి, నాకు న్యాయం జరిపించాలని సంబంధిత బాధితులు అధికారులను వేడుకున్నారు. విచిత్రం ఏమిటంటే గతంలో వాల్టా చట్టం వచ్చిన తర్వాత తన వ్యవసాయ భూమి పక్కనే ఉన్న మరొక రైతు పూసాల రమేష్ తన భూమిలో బోరు వేస్తుండగా, నాడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి బోరు బందు చేయించడం కొసమెరుపు.

**కొత్త చట్ట ప్రకారం బోరుకు బోరుకు మధ్య ఎంత దూరం ఉండాలి.. :** కొత్త చట్టం ప్రకారం, వ్యవసాయ భూమిలో బోరు బావుల మధ్య కనీస దూరం 50 మీటర్లు ఉండాలి. ఇది వాల్టా చట్టం (నీరు, భూమి, చెట్లు ఏసీటీ) ప్రకారం నిర్ణయించబడింది. వాల్టా చట్టం: ఈ చట్టం నీటి వనరులను కాపాడటానికి, భూగర్భ జలాల వినియోగాన్ని నియంత్రించడానికి రూపొందించబడింది. రెండు బోరు బావుల మధ్య కనీసం 50 మీటర్ల దూరం ఉండటం వలన, భూగర్భ జలాలు ఒకే వనరు నుండి ఎక్కువగా లాగబడకుండా నిరోధించవచ్చు. ప్రాముఖ్యత: ఇది భూగర్భ జలాల క్షీణతను తగ్గించడానికి, వ్యవసాయానికి నీటి లభ్యతను నిర్ధారించడానికి సహాయపడుతుంది.


# కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రజినీకుమార్



**హసన్ పర్తి, జులై-12(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజినికుమార్ అధ్యక్షతన హసన్ పర్తి మండలంలోని సీతా నాగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జగిరినది. ఈ సందర్భంగా హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జి కందుకూరి చంద్రమోహన్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినికుమార్, 2వ. డివిజన్ కార్పొరేటర్ లవుడ్యా రవినాయక్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చినతరువాత ఏ ఒక్క మాటను నిజం చేయలేదని, ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వాసం కోల్పోయిందని అన్నారు. పార్టీకి విధేయుడిగా పార్టీ కష్టకాలంలో పని చేసిన నాయకులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలొ బొమ్మగాని వెంకటేష్ గౌడ్, బట్టు రాకేష్ యాదవ్ పెద్ది కరుణాకర్ రెడ్డి,హసన్ పర్తి మండల ప్రధాన కార్యదర్శి గ్రామ అధ్యక్షుడు కొరబోయిన రవి, సంపత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి, యూత్ అధ్యక్షుడు బోయిని సురేష్ యాదవ్, లక్ష్మారెడ్డి, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిట్స్‌లో మ్యాట్ ల్యాబ్‌పై ఓరియెంటేషన్ కార్యక్రమం ప్రారంభం

**హసన్ పర్తి, జులై-12(ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్‌లో ఫ్యాకల్టీ నైపుణ్యాల అభివృద్ధికి "మ్యాట్ ల్యాబ్-పెడగాజీ"పై ఐదు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఫిజికల్ సైన్సెస్, మ్యాథమెటిక్స్ %ఇ% హ్యూమానిటీస్ విభాగాల అధ్యాపకుల కోసం జూలై 11 నుండి 15 వరకు ఈ కార్యక్రమాన్ని డీన్ అకడమిక్ అఫైర్స్ కార్యాలయం నిర్వహిస్తోంది. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి మాట్లాడుతూ, ఈ శిక్షణ అధ్యాపకులకు ప్రావిణ్యం పెంపొందించి, ఫలితాల ఆధారిత బోధనకు దోహదపడుతుందని చెప్పారు. ముఖ్య అతిథి డాక్టర్ అర్చన పవార్ మాట్లాడుతూ, మ్యాట్ ల్యాబ్ అనేది ప్రోగ్రామింగ్, డేటా విశ్లేషణ, అల్గోరిథంల అభివృద్ధికి ఉపయోగపడే శక్తివంతమైన వేదిక అని వివరించారు. కళాశాల యాజమాన్యం తరపున చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్‌లు పాల్గొని ఫ్యాకల్టీని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, విభాగాధిపతులు డా. శివశంకర్, డా. రమేష్ బాబు, ప్రొఫెసర్ వెంకటేష్, డా. నాగార్జున రెడ్డి, డా. ప్రభాకరా చారి, డా. సతీష్ చంద్ర, డా. మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధునితో నా ప్రయాణం నాటకంను విజయవంతం చేద్దాం

చెప్యాల ప్రకాష్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**భీమదేవరపల్లి ,జూలై 12 (ప్రజా జ్యోతి) :** బుద్ధునితో నా ప్రయాణం నృత్య రూపక నాటకం శనివారం అంబేద్కర్ భవనం, హనుమకొండలో జరుగును. ఈ కార్య క్రమంకు ఉమ్మడి కరీంనగర్, వరంగల్, సిద్దిపేట జిల్లా లోని పరిసర ప్రాంతాల ప్రజలు బుద్ధునితో నా ప్రయాణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నృత్య రూపక (నాటక) ప్రదర్శనను విజయవంతం చేయాలని చెప్పాల ప్రకాష్ ,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరారు. మానవ మనుగడలు 2600 సంవత్సరాల క్రితం ప్రతిపాదించిన మానవ జీవన విధానం ఇప్పటికి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలను ప్రభావితం చేస్తూనే ఉన్నది మనిషిని కేంద్రంగా చేసుకుని రూపొందించబడ్డ బౌద్ధం మనిషిని తననీ తాను ఎలా ఉన్నతీకరించుకోవాలో జీవితం ఎడల నూతన దృక్పథం ఆచరణ ఎలా తీర్చిదిద్దు కోవాలో వివరించిన కారుణ్యమూర్తి బుద్ధుని జీవిత విశేషాలు బౌద్ధం వేల సంవత్సరాలుగా భారతదేశాన్ని మాత్రమే కాకుండా విశ్వవ్యాప్తం అయ్యేందుకు బౌద్ధంలో దాగిన బలియైన శక్తి ఎమిటో మనకు ఈ బుద్ధినితో నా ప్రయాణం నాటకం మన కళ్ళ ముందు అద్భుతంగా ఆవిష్కరిస్తుంది. ఈ నాటకం ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో అత్యంత ఆసక్తికరంగా సంగీత అభినయ నృత్యాలు త్రివేణి సంఘమంగా మనలను రంజింప చేస్తుంది ప్రేక్షకులను ఆలోచింపచేసి ఈ బుద్ధునితో నా ప్రయాణం నాటకం మహా యజ్ఞనికి అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ పూనుకున్నది ఈ ప్రదర్శన నిమిత్తం మీ అందరి ఆదరభిమానాలను అభ్యర్థిస్తున్న ఈ నాటక ప్రదర్శనను అంబేద్కర్ భావజాలం ఉన్న వ్యక్తులు మహనీయుల ఆశయాలను కొనసాగించే విధంగా అంబేద్కర్ నాటకం విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన ఉమ్మడి జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట జూలై 12 ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం చారిత్రాత్మకమని సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ బీసీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు లడే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షనీయమన్నారు.ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసిన స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగనన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలం నాయకులు వైనాల కుమారస్వామి చిందం రవి బాసని శాంత మార్కండేయ రఫీ కుమారస్వామి మామిడి సుదర్శన్ రాజేందర్ సంపత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నాం

ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల భాను ప్రసాద్



**హసన్‌పర్తి, జులై-12(ప్రజాజ్యోతి) :** భీమారం ఏరియా కౌన్సిల్ ఆధ్వర్యంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ ఎస్వీఎస్ సర్కిల్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.7000 కోట్ల రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల భాను ప్రసాద్ మాట్లాడుతూ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కావడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకుస్తున్నాయని, ఫీజులు చెల్లించకపోతే ఎగ్జామ్స్‌కు అనుమతి ఇవ్వడం లేదని, చదువుకున్న తర్వాత సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు దీనిపై మౌనంగా ఉండటం బాధాకరమని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరమవుతుండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా భీమారం కేంద్రంలో విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థల దందాలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖను కోరారు. లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ భీమారం ఏరియా అధ్యక్షుడు బొంకూరి భాను, కార్యదర్శి పి. సుధీర్, ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, అక్షయ్, రాజు, కొట్టే వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



**ఆత్మకూరు, జులై 12 (ప్రజాజ్యోతి) :** మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం హౌస్ బుజుర్గ్ గ్రామానికి చెందిన పాం డవుల రవి భార్య జ్యోతి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. శనివారం దశ దినకర్మ రోజున కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు అందరు కలిసి కొంత డబ్బు సమాకూర్చి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్క సుమలత రజినీకర్, మాజీ సర్పంచ్ హిమం, గూడెప్పాడు మార్కెట్ డైరెక్టర నవీర్, గ్రామ అధ్యక్షులు షేక్ ఖాసీం, ప్రధాన కార్యదర్శి దామెర రాజు, ఉప అధ్యక్షులు బషీర్, కుమార్, సురేష్, సయ్యద్ మౌలా, బోడిగే రాంబాబు, హుస్సేన్, షరీఫ్, సయ్యద్ కరీం, సుభాన్ హుస్సేన్ (బల్లం), బొల్లపెల్లి సునీల్, ఖలీల్, బొబ్బిలి సైదోలి, కమల్, ఉప్పరి మొగిలి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జులై 12) :** మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు యారలసు మక్కఇటీవలే అనారోగ్యంతో మరణించింది. శనివారం వారి కుటుంబ సభ్యులను వైభవ్ శ్రీవాస్తవ కమాండెంట్ సివిల్ ఇంజనీర్(ఎస్పి), ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ సుర్జిత్ సర్కార్, సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ ధీమాన్, సబ్ ఇన్స్పెక్టర్ దినేష్, సహచరుడు యార కృష్ణా రెడ్డి అసిస్టెంట్ కమాండెంట్(డి ఎస్పి)లు పరామర్శించి వారి కుటుంబ సభ్యులైనా యార సంజీవరెడ్డి, మహేందర్ రెడ్డి,తిరుపతిరెడ్డి ,పెంతల రాధమ్మ,కుస కమలమ్మకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు.

# రేపు జరగబోయే వికలాంగుల మండల కమిటీ ఎన్నికకు కదలిరండి

- వికలాంగుల హక్కుల కోసం పోరాటం ఆగదు
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 12 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున మండల కమిటీ ఎన్నికకు వికలాంగులు వితంతులు వృద్ధులు పెద్ద సంఖ్యలో కదలి రావాలని వికలాంగుల జిల్లా అధ్యక్షులు వంశి గౌడ్ రానున్న తరుణంలో మండలంలో ఉన్న వృద్ధులు వికలాంగులు వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన మాటను మార్చిన క్రమంలో మరో పోరాటంలో సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున మండల కమిటీ నిర్మాణం చేసి వికలాంగులకు 6000 వృద్ధులు వితంతువులకు 4వేల పింఛన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని వృద్ధులు వికలాంగులు వితంతువులు అధిక సంఖ్యలో హాజరై పోరాటం చేయాల్సిందిగా పిలుపునిస్తున్నామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వారికి అండ దండగా నిరంతరం ఉంటామని పిలుపునిచ్చారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

- సభావేదిక ఏర్పాట్లను పరిశీలించిన నేతలు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 12, (ప్రజాజ్యోతి) :** తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 14న రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులు, ప్రజాప్రతిని ధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొనే బహిరంగ సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బోనగిరి పార్లమెంట్ ఇంచార్జులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నూతి సత్యనారాయణ గౌడ్, ఈ.వి. శ్రీనివాస్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు నరేష్, పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 9 మండలాలు, 2 పురపాలక సంఘాల అధ్యక్షులు బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంగా పనిచేయాలని నేతలు సూచించారు. అనంతరం సభావేదిక ఏర్పాట్లను నేతలు పరిశీలించారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి చెడుపాక వెంకట్ సస్పెండ్

రావుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు

**రాయపర్తి జూలై 12 ప్రజా జ్యోతి :** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న చెడుపాక వెంకట్ ను సస్పెండ్ చేసినట్లు రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాంపురం (ఆర్ఎన్ఆర్ కాలనీ) రావుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయపర్తి మండలం, శివరాంపురం గ్రామానికి చెందిన చెడుపాక వెంకట్ గత కొంత కాలంగా పార్టీ వ్యతిరేక విధానాలకుపాల్పడుతుండగా,క్రమశిక్షణ చర్యలు కింద శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి సస్పెండ్ చేయడం జరిగింధీ అని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల రాజిరెడ్డి తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నిర్ణయం చారిత్రాత్మక

- సీఎంకు, పీసీసీ ఛీఫ్, మంత్రులకు ధన్యవాదాలు
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల జులై 12 ప్రజాజ్యోతి :** ఇటీవల రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీల విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, 2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి బీసీలకుఆర్డినెన్స్ ద్వారారిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాబినేట్ నిర్ణయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,క్యాబినెట్ మంత్రులు అలాగే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ప్రత్యేక పరిస్థితుల దృశ్య బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడానికి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి, గవర్నర్ ద్వారా ఆమోదించుకొని బీసీ రిజర్వేషన్లు కచ్చితంగా 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని అన్నారు.విద్య, ఉద్యోగారంగాలతో పాటు రాజకీయంగా ఇతర అన్ని అంశాల్లో బిసి రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించేలా అన్ని పార్టీలు సహకరించాలని సతీష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీనాయకులు కత్తి సంపత్, తోట గట్టయ్య, బండ శ్రీకాంత్, వంగ కుమార్, నరేష్, కట్లలక్ష్మయ్య, రాజమొగిలి, పెరుమాండ్ల మొగిలి, క్రాంతి, గొల్లెపెల్లి వెంకటేశ్వర్లు, బోనగిరి తిరుపతి, మహేష్, రవి, రాజేశం, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనస్పర్ధలు వీడి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



**రాయపర్తి జూలై 12 ప్రజాజ్యోతి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మనస్పర్ధలు వీడి విజయ మే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. శనివారంపాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో.. రానున్న స్థానిక సంస్థలలో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరుతూ ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్స్,గ్రామ కోఆర్డినేటర్ల మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల కోఆర్డినేటర్లు పెద్దగాని సోమయ్య, జినుగు సురేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాల్గొని రానున్న ఎన్నికలలోఅవలంబించవలసిన వ్యూహాలపై సమావేశంలో పాల్గొన్న నాయకుందరికి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందనితెలిపారు,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలందరికీ వివరించి,రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులందరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఎంపీటీసీ కోఆర్డినేటర్లు, గ్రామ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల గడ్డ తుంగతుర్తిలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝూన్సీ రాజిరెడ్డి

తుంగతుర్తి, జులై 12,(ప్రజా జ్యోతి):



వీరులు పుట్టిన పోరాటాల గడ్డ తుంగతుర్తి గడ్డ నుండి జూలై 14 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇతర మంత్రులు చేతులు మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణి చేసే బహిరంగ సభ కు ఎమ్మెల్యే మందుల సామెల్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దండుల కదిలి వచ్చిన విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝూన్సీ రాజిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులను పేదలకు ఇవ్వలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేదలందరికీ అందజేస్తుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ సర్కార్ రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యం పై పేద కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సులు కేటాయించాలి

నాంపల్లి,జులై,12(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేయాలని, జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నాంపల్లి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక ఆర్డీవో



శ్రీదేవికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ జిల్లా నాయకులు అరిగి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల ఉన్నాయి. 22 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 90% పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నారు.ప్రతి 30 మంది విద్యార్థులకి ఒక బస్సు కేటాయించి పాఠశాలకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల నాయకులు మోహన్, నరేష్, గిరి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల తో బీసీలకు తీవ్ర అన్యాయం

### ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎత్తివేయాలి లేదా అన్ని కులాలకు అవకాశం కల్పించాలి :బిసి నేత లింగంగౌడ్

మిర్యాలగూడ, జులై 12,(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో బడుగు లకు తీవ్ర అన్యాయం చేసిందని బీసీ సంక్షేమ



సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు.శనివారంఆయన మాట్లాడుతూ గతంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఉపాధ్యాయ పోస్టుల ఎంపికలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చినా అగ్ర కులాల వారికిఉపాధ్యాయ పోస్టులు అర్హత సాధించా రన్నారు.ఈ మధ్యన బాసర ఐఐటీ లో పదవ తరగతి మార్కుల ఆధారంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కేటగిరిలో 564 మార్కులకు పిడిఎఫ్ రిజర్వేషన్ల వారు కటాఫ్ అయితే బీసీఏ వారికి 571 బిసిబివారికి 578 తక్కువ మార్పులతో అగ్రవర్ణాలు సీట్లు బతుకుతుండగా సామాజిక ఆర్థిక వివక్షకు గురైన ఎస్సీ ఎస్టీ బీసీ పిల్లలు ఎక్కువ మార్కులు వచ్చినా సీట్లను కోల్పోతున్నారన్నారు. టి డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని, లేదా అన్ని కులాలకు ఏడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి రద్దు..

### జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,జులై 12(ప్రజాజ్యోతి):



సూర్యాపేట జిల్లాలో సోమవారం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ప్రకటనలో తెలిపారు.అధికారులు అందరూ ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనాల్సి ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు .ప్రజలందరూ దీనిని దృష్టిలో పెట్టుకుని సోమవారం రావొద్దని సూచించారు.

# కాలేశ్వరం జలాలు ఇచ్చి తుంగతుర్తి లో అడుగు పెట్టు

**నీళ్లు లేక తుంగతుర్తి రైతులు విలపిస్తున్నారు**

**తుంగతుర్తి చైతన్యవంతమైన గడ్డ**

**దళిత బంధు నిధులు ఇవ్వకుండా ఎమ్మెల్యే**

**నియోజకవర్గ అభివృద్ధి పై దమ్ముంటే ఎమ్మెల్యే శ్వేత పత్రం విడుదల చేయాలి**

**మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే సొంత గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలు కాలే**

**గోదావరి జిల్లాలతో తుంగతుర్తిని సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్ఎస్ ది**

**ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్**

తుంగతుర్తి (తిరుమలగిరి), జూలై 12,(ప్రజా జ్యోతి): మాయమాటలతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తుంగతుర్తి గడ్డమీద అడుగుపెట్టే అర్హత లేదని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందు గోదావరి కాళేశ్వరం జలాలు ఇచ్చి తుంగతుర్తి లో అడుగుపెట్టు,ఏ ముఖం పెట్టికొని వస్తున్నావ్,నీళ్లు లేక తుంగతుర్తి రైతులు విలపిస్తున్నారు,రైతుల గోడు కనపడటం లేదా..? అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి తుంగతుర్తి చైత్యనవంతమైన గడ్డ నీకు గుణపాఠం చెప్తారనీ హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి గత ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం లో తుంగతుర్తి కి వచ్చి, అమలుకు నోచుకోలేని అబద్ధపు హామీలు ఇచ్చి, అందరిని పచ్చి మోసం చేసాడనీ అన్నారు.ముందు వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి...ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే కు సోయి లేదు, ఆయన దళిత ద్రోహి దళిత బంధు నిధులు లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎమ్మెల్యే అడ్డుపడుతున్నాడనీ అన్నారు.తుంగతుర్తి లో అడుగడుగునా అవినీతి, రౌడీ రాజ్యం నడుస్తుందనీ, నియోజకవర్గం 1200 కోట్లుతో అభివృద్ధి చేసిన అని గప్పాలు కోడుతుండు, దమ్ముంటే శ్వేతా పత్రం ఎమ్మెల్యే సామెల్ విడుదల చేయాలని డిమాండ్ చేశాడు. ఏవీ పనులు ?, ఏవి జీవోలు?, ఏవి ఫండ్స్? దమ్ముంటే వాటిని చూపించు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాళ్లు విసురుడు పలాయనం చిత్తగిండు రేవంత్ కి అలవాటేనని, సోమాజిగుడ ప్రెస్ క్లబ్ ను పబ్ అని



దుర్మార్గం గా మాట్లాడుతున్నాడు జర్నలిస్టుల మనోభావాలను కించ పరుస్తుండు అని అన్నారు. సీఎం పొద్దున లేస్తే రైతు సంక్షేమం అంటుండు.. దా దమ్ముంటే చర్చేద్దాం ,ఎక్కడ రైతులు సంతోషంగా ఉన్నారో తెలుసుకుందాం అని సవాల్ విసిరారు. స్థానిక ఎమ్మెల్యే సామెల్ సొంత ఊరు అడ్డగూడూర్ మండలం ధర్మారం గ్రామం పోదాం, అక్కడ రుణమాఫీ కాలేదు,భరోసా రాలేదు,కళ్యాణ లక్ష్మీ రావడం లేదు, ఏ ఉరికైనా పోదాం పా,ఎక్కడ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. భువనగిరి %ఎజూ% లెస్స మాట్లాడుతున్నాడు...ఆయన ముఖం కూడా ఎవ్వరికీ తెలియదు..ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే పది ఓట్లు అతనికి రాలేదని ఎద్దేవ చేశారు.మంత్రి ఉత్తమ్, ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి సొంత ఊరిలో కూడా రుణమాఫీ కాలేదనీ అన్నారు.ఎక్కడైనా చర్చ కు రెడి..కాంగ్రెస్ నాయకులు అందరూ కేసీఆర్ ను తిట్టడంమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. పదేళ్లపాటు కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో సుమారు లక్ష 25 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కావాలని కక్షతో ఈ దద్దమ్మలు నీళ్లు ఇవ్వడం లేదనీ,రైతుల ఉసురూ పోసుకుంటున్నారని మండిపడ్డారు.ఈ అసమర్థ నాయకులతో తెలంగాణ ఆగం అయింది... నోటికి వచ్చిన హామీలను ఇచ్చి అందరిని మోసం చేశారన్నారు. ఈ నియోజకవర్గంలో గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులకు, పనులకు కొబ్బరికాయ లు కొడుతూ ఎమ్మెల్యే సామెల్ పబ్బం గడుపుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పాలన కొనసాగించాలని హెచ్చరిస్తూ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, జిల్లా నాయకులు,నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెనకబడిన తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు

తుంగతుర్తి, జులై 12,(ప్రజా జ్యోతి): అన్ని రంగాలలో వెనుకబడ్డ దళిత నియోజకవర్గానికి ఈనెల 14వ తారీఖున నియోజకవర్గంలో నిర్వహించేటటువంటి ముఖ్యమంత్రి సభలో విద్యా, వైద్య రవాణా సదుపాయాలకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. సాగునీటి రంగంలో వారబంది విధానాన్ని రద్దుచేసి రైతులకు నిత్యం సాగునీరు అందించేలా కృషి చేయాలన్నారు.
నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృత్తి విద్యా కళాశాల లేదని తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రికి పూర్తి నిధులు కేటాయించి దానికి అనుగుణంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్రాన్ని రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మోత్కూర్ ను కూడా రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలన్నారు. నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసి నిధులు కేటాయించకుండా ఉన్నారని ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు. తిరుమలగిరి పట్టణంలో



మినీ బస్ డిపోను ఏర్పాటు చేయాలన్నారు మోత్కూర్ లో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు. రుద్రమ చెరువును రిజర్వాయర్ చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలి అన్నారు.ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుచేసి యువత ఉపాధి కల్పించాలని కోరారు. ప్రసిద్ధపనిగిరి బౌద్ధ క్షేత్రానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. నియోజకవర్గంలోని అనేక అంతర్గత రహదారులు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా లేదని వెంటనే రహదారుల నిర్మాణం పూర్తి చేసి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ప్రజలకు బియ్యం ఉచితంగా ఇచ్చేది మాత్రం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు, గాజుల మహేందర్,మండల ప్రధాన కార్యదర్శి సంకృ నాయక్, పూసపల్లి శ్రీనివాస్, పొడిటి సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు యోధుడు , దొడ్డ మృతి బాధాకరం

చిలుకూరు, జూలై 12 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత , తెలంగాణ సాయుధ పోరాట యోధుడు , విప్లవ ధీరుడు , దొడ్డ నారాయణరావు మృతి చాలా బాధాకరమని దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతబాబు అన్నారు. శనివారం



చిలుకూరు గ్రామంలో నారాయణరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డ నారాయణ రావు గారు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ మహెూన్నతమైన వ్యక్తి , 1940 వ దశాబ్దంలో నిజాం నవాబు కు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు , పోరాట పటిమగల వీరుడు , సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి , చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణరావు ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి నారాయణరావు అని అన్నారు. చిలుకూరు గ్రామం మరియు మండల అభివృద్ధిలో నారాయణరావు పాత్ర కీలకమన్నారు . గ్రామ సర్పంచిగా, ఎంపీపీగా ,సింగిల్ విండో చైర్మన్ గా, నల్లగొండ జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టి , పదవులకు వన్నె తీసుకొచ్చారని గుర్తు చేశారు . ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని , ఆయన జీవితకాలం కొనసాగించిన పోరాట పటిమను ఆదర్శంగా చేసుకొని నేటి యువతీ యువకులు , కమ్యూనిస్టు యోధులు , కార్యకర్తలు , నాయకులు , ఆయన ఆశయాలను కొనసాగించాలని , మరోసారి కీర్తిశేషులు దొడ్డ నారాయణ రావు కి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి , కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ , జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు , తదితరులు పాల్గొని వారికి ఘన నివాళులు నివాళులర్పించారు

# స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా

**బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు**

**కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు**

**బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు**

**ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది**

**బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది.**

**అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే**

**ఏం ఒరగ పెట్టారని పాలాభిషేకాలు**

**విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ, జులై 12(ప్రజా జ్యోతి ) స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు.కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా



నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు అని తెలిపారు.ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది అని అడిగారు.బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు.గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు.తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి? 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినారాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో వుంది. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా..సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు. తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ...ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా..ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సబబమని విమర్శించారు. ఏం సాధించారని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విమర్శించారు. విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు టీవీన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ వైస్ ఎంపీపీలో చింతపల్లి సుభాష్, ఆర్వపల్లి సరిత నరసింహ, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్దన్ రావు,నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,రాయిన బోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, అరెకంటి రాములు, కేతావత్ శంకర్ నాయక్, ఎర్ర యాదగిరి,సత్యనారాయణ,కడారి సైదులు,గోసుల శివ, కర్నాటి రవి,శిమర్ల కృష్ణ, రమావత్ తులసిరామ్, గుండాల వెంకట్, ఆడారపు హరికృష్ణమైనంపల్లి ప్రవీణ్,శ్రీశైలం, వద్య గణేష్,నార్య నాయక్,తదితరులు ఉన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం

– జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి జూలై 12 (ప్రజాజ్యోతి)** సబ్బండ వర్ణాల అభివృద్ధి కాంగ్రెస్ దయమని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రివర్గంతో పాటు, పార్టీ అధ్యక్షున్ని బీసీ వర్గానికి కేటాయించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకుందని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సొంతింటి కలను నెరవేరుస్తూ పేదల గుండెల్లో నిలిచిపోయిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. గత ప్రభుత్వ హయంలో మహిళలను కించపరుస్తూ మంత్రివర్గంలో ఒక పదవి కూడా ఇవ్వని నియంత ప్రభుత్వం కేసీఆర్ పై ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్వేచ్ఛకు మారు పేరని అన్నారు. దొరల పాలనలో సబ్ బండ వర్ణాలు అణిగిపోయాయని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియను కామారెడ్డి లోని షబ్బీర్ అలీ ఇంట్లో ప్రక్రియను పూర్తి చేసి ఎన్నికల హామీలో భాగంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. అమలును జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు దయ్యాలు వేదాలను వల్లించినట్లు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పిన బిఆర్ఎస్ కు బుద్ధి రావడం లేదని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వానికి సూచనలు ఇస్తూ ప్రతిపక్ష హోదాను కాపాడుకోవాలని సూచించారు.

## కామారెడ్డి జిల్లా జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీగా రుస్తుం విఠల్ రావు నియామకం



**కామారెడ్డి ప్రతినిధి జూలై 12. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామానికి చెందిన రుస్తుం విట్టల్ రావు దిల్సుగ్ నగర్లో జూలై 11 శుక్రవారం నాడు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కమిటీ సమావేశంలో సంస్థ స్థాపకులు జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనలు, విధివిధానాలు, సామాజిక సేవ హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ ఎంపికైన కమిటీ మెంబర్లకు వారి సేవ పట్ల హర్షం వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులకు సమాజసేవలో హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలు సూచనలు చేశారు. సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన లో సంస్థ ఎల్లవేళలా ప్రతి సామాన్యుడికి అందుబాటులో ఉండి తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని హామీ ఇచ్చారు. రుస్తుం. విఠల్ రావు ని కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా సంస్థ అధ్యక్షులు నియమిస్తూ నియామక పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుస్తుం.విఠల్ రావు మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరికి తన వంతు బాధ్యత నిర్వహిస్తానని సంస్థ పట్ల అంకితభావంతో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో గిరిజ రాణి ,ఉప్పల్ మహిళా ప్రొటెక్షన్ సెల్ మెంబర్ నాగపూరి. అశ్విని,వినోద్, ఆనంద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ కవి అవార్డు కల్పన దేవసానికి ప్రధానం






**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 12.** శనివారం నీతి ఆయోగ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ తొమ్మిదేండ్ల విజయయాత్రను పూర్తి చేసుకున్న శుభసందర్భంలో హైదరాబాద్ చిక్కడపల్లిలో త్యాగరాయ గానసభ లో ఘనంగా కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమ్మేళనం కు నిజామాబాద్ జిల్లా కంజర బాలికల గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధి నిర్వహిస్తున్న కల్పన దేవసానికి ప్రత్యేక ఆహ్వానం లభించింది. ఈ కార్యక్రమంలో కల్పన కు 2025 సంవత్సరానికి గాని జాతీయ ఉత్తమ కవి అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యోగుల సంఘం హానరరీ చైర్మన్ అండ్ సుప్రీంకోర్టు అడ్వకేట్ ఎ పద్మాచారి, సాహితీవేత్త విమర్శకులు ఎన్ వి రఘువీర్ ప్రతాప్ , ఫౌండేషన్ అధ్యక్షులు డా కె చక్రవర్తి కల్పనకు అవార్డు ప్రధానోత్సవం చేశారు. ప్రముఖ సాహితీ వేత్తలు భాగం పంచుకున్నారు. ఇంత గొప్ప అవార్డు పొందడం పట్ల కుటుంబ సభ్యులు, సహచర ఉపాధ్యాయులు ఇంకా మిత్ర బృందం కల్పన దేవసానికి అభినందనలు వ్యక్తం చేశారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



**బోధన్ జూలై 12.(ప్రజాజ్యోతి)** బోధన్ పట్టణం వెంకటేశ్వర కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాటాపూర్ గ్రామానికి చెందిన అబ్బ గోని లక్ష్మీనర్సయ్య గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా బంజారా సేవ సంఘం ఎడపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక



**బోధన్ జూలై 12(ప్రజాజ్యోతి).** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో అల్ ఇండియా బంజారా సేవ సంఘం మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు.. ఈ ఎన్నిక జిల్లా పర్యవేక్షకుడు తరాచంద్, మండల ఎన్నికల అధికారి మున్య నాయక్ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో వడ్డేపల్లి గ్రామంలోని జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ ఆలయంలో బంజారా సభ్యులతో సమావేశమై, నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల అధికారి మున్య నాయక్ మాట్లాడుతూ, ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల బంజారా సభ్యులతో సంప్రదించి ఈ ఎన్నికలు నిర్వహించామని, బంజారా సోదరుల మధ్య ఐక్యత బలపడేలా, అభివృద్ధి దిశగా కృషి చేయాలనే లక్ష్యంతో ఈ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మెగావత్ గంగాధర్ మాట్లాడుతూ, తనపై చూపిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ తమ సంఘాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మనస్ఫూర్తిగా పని చేస్తానని తెలిపారు. జిల్లా కమిటీతో పాటు, తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బంజారా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సైకి సన్మానం




**రామారెడ్డి జూలై 12 (ప్రజాజ్యోతి)** రామరెడ్డి మండల పోలిస్టేషన్ కి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై లావణ్య కు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా,గొల్లపల్లి గ్రామ పోలీస్ అధికారిని సుప్రియ ఇరువురికి మర్యాద పూర్వకంగా కలిసి షాలువతో సత్కరించిన గొల్లపల్లి గ్రామ పంచాయితీ మాజీ పాలక వర్గం, బరాస సీనియర్ నేత పాల మల్లేశ్,మాజీ వార్డుసభ్యులు,కె.రాజయ్య,వి.లింగం.జె,మస్కట్ మల్లయ్య,మాజీ రైతు బంధు అధ్యక్షుడు మర్రి భూమయ్య, మాజీ విడిసి అధ్యక్షుడు మర్రి అంజయ్య,బిఆర్ఎస్ నాయకులు జె.మల్లయ్య, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డిపేట్,జులై12(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి సీఐగా బాధ్యతలు స్వీకరించిన రాజారెడ్డిని నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ రాజారెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలో పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రాం రెడ్డి,నర్సింహా రెడ్డి,గోపాల్,శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ఐటీ సాధించిన విద్యార్థినికి సన్మానం



**నాగిరెడ్డిపేట్,జులై12(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని వదలపర్తి గ్రామానికి చెందిన మోటూరి కీర్తి ట్రిబుల్ ఐటీలో సీటు పొందిన సందర్భంగా శనివారం మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని,తద్వారా కన్న తల్లిదండ్రులకు,విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి,నర్సింహా రెడ్డి,గోపాల్,శివ కుమార్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దోమకొండకు షబ్బీర్ అలీ రాక

**దోమకొండ జూలై 12. (ప్రజా జ్యోతి)** దోమకొండ మండల కేంద్రంలో ఆదివారం జరిగే మహంకాళి బోనాల జాతరకు జరిగే ఉత్సవాలకు హాజరైతునట్లు దోమకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం మధు ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా సికింద్రాబాద్ లో జరిగే మహంకాళి బోనాల జాతర రోజునే దోమకొండలో ఉజ్జయిని మహంకాళి (చాముండేశ్వరి) బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ సహాయారుడు షబ్బీర్ అలీ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుంటారని అన్నారు. ఈ ఉత్సవాలకు దోమకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరుకావాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.



## బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు

**నిజామాబాదు ఆర్ సి ప్రజాజ్యోతి న్యూస్** అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ నిజామాబాద్ నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి మాట్లాడుతూ.. స్థానిక సంస్థలు బీసీలకు42 % రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి ఆర్మూర్ యొక్క ఇన్చార్జ్ ప్రొద్దుటూరువినయ్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన శ్రీరామ్ మహిపాల్ చారి. అలాగే బీసీల రిజర్వేషన్లు బీసీలువిశ్వకర్మలు వినియోగించుకొని స్థానిక సంస్థల్లో విశ్వకర్మలు సత్తా చాటి ప్రభుత్వం చేసిన బీసీ రిజర్వేషన్లకు ప్రతిఫలంగా గెలుపును బహుమతిగా ఇవ్వాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది విశ్వకర్మలు అందరూ స్థానిక సంస్థలు పోటీలో నిలవాలని అలాగే అఖిల భారత విశ్వకర్మ మహాసభ తరపున సాహ సహాయ సహకారాలు పూర్తిగా ఎల్లవేళలా అందిస్తామని ఈ సందర్భంగా జరిగింది. అఖిల భారత విశ్వకర్మహాసభ నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ చారి.



# ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

– అధికారులను ఆదేశించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి







**ధర్పల్లి, జులై12(ప్రజా జ్యోతి)** మండలం కేంద్రంతోపాటు గ్రామాలలో శనివారం నాడు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పర్యటించారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవటం వలన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మొదటి విడతలో 1 లక్ష రూపాయలు తమకందాయని లబ్ధిదారులు ఎమ్మెల్యేతో తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం అయ్యేలా అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇతర పార్టీల నుండి 15 మంది యువకులు ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి యువకులు పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అమలు చేస్తుందని ఆయన చెప్పారు. పేదవాళ్ల కోసం సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప, అభివృద్ధి ఏమి చేయలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఎంపీడీవో రాజేష్, మండల అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చేలిమెల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, సుభాష్, సురేందర్ గౌడ్, గాదరి పోతన్న, చెలిమెల శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబలను పర్మర్శించిన కాంగ్రెస్ నాయకులు



**కమ్మర్పల్లి జులై 12,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పర్మార్శించారు. బషీరాబాద్ గ్రామానికి చెందిన చిలివేరి చిన్న గంగారం ఇటీవల అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదే బషీరాబాద్ గ్రామానికి చెందిన డిష్ శ్రీకాంత్ వాళ్ల అమ్మ గంగుబాయి ఇటీవల ఆనారోగ్యంతొ మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చాడం జరిగింది. కోన సముందర్ గ్రామానికి చెందిన గణేష్ వల్ల నాన్న లక్ష్మీరాజారం ఇటీవల గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిసె అంజమ్మ భర్త అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారిని పరామర్శించి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. కోన సముందర్ గ్రామానికి చెందిన అజిజ్ పొట్టకూటి కోసం గల్ఫ్ దేశం దుబాయ్ వెళ్లి అక్కడ మరణించారు. ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రభుత్వం తరఫున ఇచ్చే 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా కృషి చేస్తానని తెలపడం జరిగింది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమెరికా పర్యటన పూర్తి చేసుకుని వచ్చిన మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్కు ఘన సన్మానం

**రాజంపేట జూలై 12 (ప్రజా జ్యోతి)** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించి స్వదేశానికి చేరుకున్న ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ గారికి మర్యాదపూర్వక సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎస్టి సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్, దండం నాగభూషణం, మాజీ ఎంపిటిసి సాగర్, కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ శంకర్ సార్ పాల్గొన్నారు. అన్నీ వర్గాల నాయకులు జజాల సురేందర్ సేవలను ప్రశంసిస్తూ, ఆయన అనుభవం గ్రామీణాభివృద్ధికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు.



## అంకితభావంతో విధులు నిర్వహించాలి: సీఐ సంపత్ కుమార్

– పోలీస్స్టేషన్లో రికార్డుల తనిఖీ, సిబ్బందికి సూచనలు




**రాజంపేట జూలై 12 (ప్రజా జ్యోతి)** పోలీస్ సిబ్బంది ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలంటే తమ విధుల్లో అంకితభావంతో పనిచేయాలని భిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) సంపత్ కుమార్ అన్నారు. శనివారం ఆయన రాజంపేట పోలీస్ స్టేషన్ను సందర్శించి స్టేషన్లోని రికార్డులను సమీక్షించారు. అనంతరం డ్యూటీలో ఉన్న సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసు దర్యాప్తులో నిబంధనలను పాటించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం చూపే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పని చేయాలని, పోలీసులపై ప్రజలకు మంచి అభిప్రాయం కలిగేలా వ్యవహరించాలని సూచించారు.

# మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



**రామారెడ్డి జూలై 12 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా షాలువతో సన్మానించిన రామరెడ్డి మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు గురజాల నారాయణ రెడ్డి, రామరెడ్డి బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, రామారెడ్డి మండల సీనియర్ నాయకుడు పాల మల్లేశ్, వార్డు సభ్యులు రాజయ్య, లింగం, మల్లయ్య, మాజీ విడిసి అధ్యక్షుడు మర్రి అంజయ్య,గ్రామ మాజీ రైతు బంధు అధ్యక్షుడు మర్రిభూమయ్య,బిఆర్ఎస్ నాయకులు మల్లయ్య, గ్రామ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఆదర్శం సిద్దిపేట కేసీఆర్ నగర్

– సిద్దిపేట కెసిఆర్ నగర్ రెండు పడకల గదుల వద్ద బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** సిద్దిపేట కెసిఆర్ నగర్ రెండు పడకల గదుల వద్ద బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిద్దిపేట డబుల్ బెడ్రూం ఇళ్లు దేశానికే ఆదర్శమని, నా స్వంత ఇల్లు కట్టుకుంటే ఎంత శ్రద్ద తో కట్టిస్తానో అలానే కెసిఆర్ నగర్ డబుల్ బెడ్రూం ఇల్ల నిర్మాణం కు అంతే శ్రద్ద తో ఉన్నానని, దాదాపు 100 సార్లు కు పైగా ఇక్కడి వచ్చి ప్రతి ఇళ్లు ఎలా ఉండాలో చెప్పి పేదింటి కల నెరవేర్చన్నారు..సకల హంగులతో నిర్మాణం చేపట్టపని చెప్పారు.. ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు ఇచ్చామని.. ప్రతి ఇంటి ముందు చెత్త ఉండొద్దని, ప్లాస్టిక్ వాడొద్దని సూచించారు.బంగారు మైసమ్మ బోనాల ఘనంగా అద్భుతం గా నిర్వహించారని నిర్వహకులను అభినందించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలి

– వెదురు పరిశ్రమల సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల శ్రీనివాస్



**సిద్దిపేట ప్రజాజ్యోతి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల వృత్తులను కాపాడాలని, వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలని వెదురు పరిశ్రమల సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల శ్రీనివాస్ అన్నారు. శనివారం తుమ్మల శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన ను సిద్దిపేట లో బీసీ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాను రాను సమాజంలో కుల వృత్తులు కనుమరుగు అవుతున్నాయని, ప్రభుత్వాలు, వాటికి చూయుత ను ఇచ్చేందుకు పథకాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. చైనా లాంటి దేశాలలో 70 శాలాని కి పైగా వెదురు ఉత్పత్తులనే వాడుతారని, మన దేశంలో కూడా అలా వాడేలా చేయాలన్నారు. ప్లాస్టిక్ వలన పర్యావరణానికి ఆరోగ్యానికి ఎంతో హానికరమని వెదురు తో తయారుచేసిన ఉత్పత్తులను ప్రభుత్వం ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. శాలివాహన సంఘం నాయకులు, టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంతానికి చెందిన వ్యక్తిని మహేంద్ర మేదరి సంఘం గుర్తించి వెదురు పరిశ్రమ సహకార సంఘాల రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగివ్వడం గర్వకారమన్నారు. అనంతరం మహేంద్ర మేదరి రాష్ట్ర ఉద్యోగ సంఘాల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పాతకోటి నరసింహులు, బొమ్మిడి కనకారావు, ఊరే శ్రీనివాస్, మహేంద్ర సంఘం నేతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు రాములు, ఐలయ్య, సత్యనారాయణ, కౌన్సిలర్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఆలయాల అభివృద్ధి

– నియోజకవర్గంలోని నాలుగు దేవాలయాలకు 1కోటి 48 లక్షలు మంజూరు..

– ఆలయాల ప్రతినిధులకు, గ్రామాల ప్రజలకు మంజూరు పత్రాలని అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**కెసిఆర్ ముఖ్య మంత్రిగా సిద్దిపేట నియోజకవర్గం అనేక దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. నియోజకవర్గం లోని నాలుగు దేవాలయాలకు రూ. 1కోటి 48లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు.. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు కెసిఆర్ ముఖ్యమంత్రి నాయకత్వం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నియోజకవర్గం లో అనేక దేవాలయాలు మంజూరు చేసుకున్నామని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే ఆలయ అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపి, ప్లాన్స్ ఎస్టిమెట్స్ వేసి అప్రూవల్ చేశామని చెప్పారు.. ఈ ప్రభుత్వం పై మంత్రి పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేపించామని చెప్పారు.. గత ప్రభుత్వం లో ఆలయాలకు పూర్వ వైభవమ్ తెచ్చామని, ఈ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయిన ఒక్క కొత్త ఆలయాలనికి నిధులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.. నియోజకవర్గం లో శివాలయం రాజ్ గోపాల్ పేట్ 35లక్షలు... బీరప్ప టెంపుల్ – అనంత సాగర్ – 32లక్షలు సీతా రామ చంద్ర స్వామి టెంపుల్ – రాఘవా పూర్ 36 లక్షలు...శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం – రావూరుకుల 50లక్షలు మొత్తం గా కోటి 48 లక్షలు మంజూరు చేసుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలకి ఆలయాల ప్రతినిధులకు మంజూరు పత్రాన్ని అందజేశారు త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం చేసేల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెరుగు రాజనర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ పెట్టే దమ్ముందా నీకు రేవంత్ రెడ్డి

– సిద్దిపేటలో అన్ని కార్యక్రమాలు బందు పెట్టిండు..ఇదెక్కడ పద్ధతి

– మళ్లీ మన సిద్దిపేటకు పూర్వ వైభవం రావాలంటే మళ్ళా ప్రతిష్ట పెరగాలంటే కేసీఆర్ రావాలి

– మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో శనివారం 167 లబ్ధిదారులకు 38 లక్షల 54 వేల సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూవర్షాలు పడతలేవు పత్తి చేనులు ఎండిపోయే పరిస్థితి ఉంది అన్నారు రేవంత్ రెడ్డి ఏమో మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తుండని విమర్శించారు. మహారాష్ట్రలో వర్షాలు పడుతుంటే ఇవాళ గోదావరి నదిలో ఎనిమిది లక్షల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి రోజుకు 80 టీఎంసీల నీళ్లు పోతున్నాయి.మోటర్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక సాగర్ నిండిపోతుంది. అట్లా అన్ని రిజర్వాయర్లు నింపొచ్చు అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఊరికే బధనం చేస్తున్నారు. అన్నారుమేడిగడ్డ బ్రిడ్జి పైన లారీలు మోటర్లు నడుస్తున్నాయి ఒకవేళ మేడిగడ్డ మొత్తానికే కూలితే మోటర్లు లారీలు ఎందుకు నడుస్తున్నాయి. అని ప్రశ్నించారు రంగనాయక సాగర్ కాళేశ్వరం కాదా ? మల్లన్న సాగర్ కాళేశ్వరం కాదా ? కొండపోచమ్మ సాగర్ కాళేశ్వరం కాదా ?ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు అన్నారు.సత్తా ఉంటె, దమ్ముంటే పెట్టు అసెంబ్లీనువ్వేం చేసావో.. మేము ఎం చేసామో మాట్లాడుదాం. అన్నారు అసెంబ్లీ పెట్టె దమ్ముందా నీకు రేవంత్ రెడ్డి.అన్ని అబద్దాలు మాట్లాడటం తప్ప ఎం తెలుసు అన్నారు– కృష్ణ నదిలోకి నీళ్లొచ్చి 36 రోజులైనా ఎందుకు కల్వకుర్తి మోటార్లు స్టార్ట్ చెయ్యలేదని నువ్వు మోటార్లు ఆన్ చేస్తావా మేము చేయాలా అని మేము ప్రశ్నిస్తే కల్వకుర్తికి మోటార్లు ఆన్ చేసారు. అని రైతులు ఏం చేశారు కాళేశ్వరం ఏం చేసింది. కాళేశ్వరం ఓపెన్ చేస్తే కేసీఆర్ కి పేరు వస్తుందని ఓర్వ లేక నీళ్లు ఆపుతుండు. అని విమర్శించారు కుంగినై రెండు పిల్లర్లు ?పేర్లు చేస్తే ఆరే ఆరు నెలల్లో అంతా. మంచిగా అయితది. అనికండ్ల ముందు నీరు పోతున్నాయి కానీ రైతులకు నీళ్లు ఇస్తలేడు. అన్నారు అన్ని బందు పెట్టిండు ఇప్పుడు మల్ల రైతుబంధు అంటుండు అన్నారు కెసిఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతుబంధు ఇస్తే.. రేవంత్ ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తుండు అని విమర్శించారు.కొంతమంది ఒక పంట వేయకపోతే వాళ్లకు రైతుబంధు ఇస్తలేడు. ఊర్ల పోతే చెబుతున్నారు. ట్రాక్టర్లు వస్తలేవు సార్, చెత్త బండ్లు వస్తలేవు సార్ అంటున్నారు.కెసిఆర్ ట్రాక్టర్లు కొనిచ్చిండు, రేవంత్ కు అందులో డీజిల్ కొట్టడానికి పైసలు లేవు కెసిఆర్ ఉండంగా కెసిఆర్ కిట్ వస్తుంది ఇప్పుడు అది కూడా బంద్ అయింది మల్ల నేను రాను బిడ్డో సర్కారు దావకానకు అన్నట్లు అయింది అన్నార ప్రజలన్నీ గమనిస్తున్నారు రేవంత్ కి మాటలెక్కున్నాయి చేతలు తక్కువ ఉన్నాయి అన్నారు మళ్లీ మన సిద్దిపేటకు పూర్వ వైభవం రావాలంటే మళ్ళా ప్రతిష్ట పెరగాలంటే కేసీఆర్ రావాలి.అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేరుగు రాజనర్స్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై స్పందన ఎక్కడ?

- పార్టీ ఎజెండా కార్యక్రమాలకు పెద్దపీట
- మున్సిపల్ పరిధిలో డెంగ్యూ సమీక్షించిన పాపాన పోలేదు
- అధికారుల నిర్లక్ష్యంపై నాయకుల అదుపు లేదు
- శుభ్రత పరిశుభ్రత లోపించిన అధికారు లకు ఆదేశాలు లేవా
- ప్రచార కార్యక్రమాలకు ముందుకు ప్రజల కష్టాలకు వెనక్కు
- ఇదే నాయకుల ప్రవర్తన





**ప్రజా జ్యోతి రామయంపేట్ జూలై 12** స్థానికంగా నాయకులు సమస్యల నుంచి కాపాడుతామని ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రచారంలో ముందుండి నడిపించిన వైనం ఇప్పుడు రామాయంపేట సమస్యలు కుప్పలుతిప్పలుగా పేరుకపోతున్నాయి,, ఎమ్మెల్యే పరిధిలో లేని సమస్యల స్థానిక అధికార నాయకులు పనిచేయవలసి ఉన్న సమస్యలు పెరిగిపోతున్నాయి, కానీ నాయకుల స్పందన ఎక్కడ కనిపించడం లేదని ప్రజలు బాధితులు అంటున్నారు, సంక్షేమ పథకాలు ఇంద్రమ్మ ఇల్లు లాంటి కార్యక్రమాలను ఎమ్మెల్యే తరపున సంక్షేమ పథకాలను రామాయంపేటకు మండలానికి అందిస్తున్న అతని పరిధిలో లేని స్థానిక సమస్యలపై అప్పుడు ప్రజల ముందుకు వెళ్లిన అనుభవం ఉన్న ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు, ఎమ్మెల్యే గారు తెచ్చిన కార్యక్రమాలను చేసి చేతులు దులుపు కుంటున్నారంటున్నారు, పార్టీ ఎజెండా ప్రచార కార్యక్రమాలను అట్టహాసంగా ఆడంబరంగా నిర్వహిస్తూ ఎమ్మెల్యే దృష్టిలో పడడానికి పోటీపడుతున్నారు, అధిష్టానం అది నాయకుడు 100 మైళ్ళ దూరంలో ఉండగా పరిశుభ్రత లేక మున్సిపల్ పరిధిలోని డెంగ్యూ వ్యాధి వచ్చిన ప్రాంతం పరిశుభ్రత పై మున్సిపల్ అధికారులను కానీ వైద్య అధికారు లను ఆదేశాలిచ్చి నడిపించవలసిన స్థానిక నాయకులకు అధికారులపై ఏమాత్రం అదుపు లేదు, చిత్తశుద్ధి ఉంటే ప్రజాక్షేత్రంలోకి రావాలని అని ప్రజలు అడుగుతున్నారు,,ఎన్నికల అప్పుడు ముందు ఉండి హామీ ఇచ్చిన స్థానిక నాయకు లు సరే ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు,,, జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకున్న వరకు కూడా సమాచారం లేకపోవడం శోచనీయం అంటున్నారు , అభివృద్ధిపై మాటలు చెబుతున్న ఒక అంగుళం కూడా ముందుకు లేక పట్టణంలో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోవడం పట్ల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు, పండుగ కార్యక్రమాలకు ముందుకు వస్తారని ప్రజల కష్టాలకు సమస్యలకు పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు విమర్శిస్తున్నారు

# అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న కుకునూరుపల్లి పోలీసులు





**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కుకునూరు పల్లి :** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులో నుంచి కాపర్ తీగ( రాగి) ను తీసి దొంగతనంగా అమ్ముకుంటూ జల్సాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను కుకునూరుపల్లి పోలీసులు అత్యంత చాకచక్యంతో పట్టుకున్నారు. సుమారు 185 కేసుల్లో నిందితులుగా ఉన్న ఈ దొంగల ముఠాను పట్టుకున్న పోలీసు బృందాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ప్రత్యేకంగా అభినందించారు. అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు నేపథ్యంలో శనివారం కమీషనరేట్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సి.పి అనురాధ మాట్లాడుతూ... రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్ పూర్ జిల్లా, జూనతి గ్రామానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్, మహమ్మద్ షాకీర్, ప్రస్తుతం పరారీలో ఉన్న తెలిమ్ ఖాన్, సలీం అలియాస్ సోహెల్, అక్రమ్ లు జెసిబి డ్రైవర్లుగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పలుచోట్ల పనిచేస్తున్నారు. తాగుడుతో పాటు పలు వ్యసనాలకు బానిసలైన వీరికి వచ్చే జీతం డబ్బులు చాలకపోవడంతో దొంగతనాలకు పాల్పడ్డారు. వీళ్లు పనిచేసే చోట్ల నిర్మానుష్య ప్రదేశాలలో ఉండే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను లక్ష్యంగా చేసుకొని రాత్రిళ్ళు ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ను దొంగిలించి వాటిని అమ్ముకొని జల్సాలకు పాల్పడుతున్నారు. సిద్దిపేట జిల్లాతో పాటు కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, రాచకొండ కమిషనరేట్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోనీ మొత్తం 185 కేసులలో వీరంతా నిందితులుగా ఉన్నారు. గత నెల 27 వ తేదీన కొండపాక మండల కేంద్రంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ ను ఎత్తుకెళ్లినట్టుగా విద్యుత్ శాఖ ఏ ఈ కుకునూరు పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరుసగా అనేక చోట్ల ఇలాంటి దొంగతనాలు జరుగుతుండడంతో పాటు రైతులకు కరెంటు సరఫరా జరగక ఇబ్బందులు ఏర్పడడంతో దొంగలను ఎలాగైనా పట్టుకోవాలని దృఢ సంకల్పంతో గజ్వేల్ ఏసిపి నరసింహులు ఆధ్వర్యంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ ఐ శ్రీనివాస్, బేగంపేట ఎస్ ఐ మైపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, రమణ, కానిస్టేబుళ్లు రమేష్ , శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేష్ ,తిరుపతి, సతీష్, మజీద్, రత్నాకర్, చంద్రం, స్వప్న, వనిత, శ్రీకాంత్, రమేష్ లతో పోలీసు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు అధునాతన సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో కుకునూరు పల్లి పోలీసులు నిందితులు మహమ్మద్ అజారుద్దీన్, మహమ్మద్ షాకిర్లను పట్టుకున్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు సిపి అనురాధ తెలిపారు. నిందితుల నుంచి 272 కిలోల కాపర్ వైరు, 3,24,700 రూపాయల నగదు, ఒక మోటార్ సైకిల్, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అతి తక్కువ సమయంలో, అత్యంత చాకచక్యంతో పట్టుకున్న కుకునూరుపల్లి ఎస్.ఐ శ్రీనివాస్ తో పాటు పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అనురాధ ప్రత్యేకంగా అభినందించారు.

# చెట్లను నరికిన పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

– రాష్ట్ర ప్రభుత్వం చెట్లు పెడితే విద్యుత్ అధికారులు చెట్లు నరకడం

– ఇష్టం వచ్చినట్టు చెట్లను నరికి రోడ్లపై పడేసిన తొలగించని గ్రామపంచాయతీ అధికారులు పారిశుద్ధ్య కార్మికులు







**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతున్న ఫారెస్ట్ అధికారులు చెట్లను నరికి నడిరోడ్డుపై పడేసిన పట్టించుకోవడంలేదని పెద్ద శంకరంపేట్ ప్రియాంక కాలనీ ప్రజలు చెబుతున్నారు. పెద్ద శంకరంపేట లో 14వ వార్డు అయినా ప్రియాంక కాలనీ లో అన్ని వార్డ్ కన్నా అత్యధిక జనాభా కలిగిన కాలనీ, మరియు ఎక్కువగా వాహనదారులు స్కూల్ బస్సులు ఈ రోడ్డు వెంబడి ఎక్కువగా వెళుతుంటాయి.. రాష్ట్ర ప్రభుత్వం చెట్లను పెంచండి ప్రతి ఇంటి ముందట ప్రతి ఒక్కరూ చెట్టును నాటాలి అని చెబుతుంటే ప్రియాంక కాలనీ వాసులు చెట్లను ఇంటి ముందడే కాకుండా కాలనీరోడ్లు కి ఇరువైపులా చెట్టును నాటి కాపాడుకుంటూ వస్తున్నామని అధికారులకు చెప్పిన పెద్ద శంకరంపేట్ విద్యుత్ శాఖ అధికారులు అక్రమంగా ఇష్ట వచ్చినట్లు చెట్లను నరికి రోడ్డుపై పడేసి వెళ్తున్నారని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం క్రితం ఇదేవిధంగా చెట్లను నరికి రోడ్డుపై పడేసి వెళ్తే వాహనాదారులకు పాదాచారులకు చాలా ఇబ్బంది కలిగిందని ప్రియాంక కాలనీ ప్రజలు అందరం కలిసి నరికిన చెట్టు ను తొలగించుకున్నామన్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా లక్షలాది మొక్కలను నాటుతుంటే మరోవైపు విద్యుత్ అధికారులు చెట్లను నరికి వేయడం రోడ్డుపై పడేయడం జరుగుతుంది.. నరికిన చెట్లను తొలగించండి అని ,గ్రామపంచాయతీ అధికారులు చెప్పిన వాటిని తొలగించకపోవడం బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా. పై అధికారులు చెట్లను నరికిన రోడ్డుపై పడేసిన విద్యుత్ శాఖ అధికారుల పై రోడ్డుపై పడి ఉన్న చెట్లను తీయని గ్రామపంచాయతీ అధికారుల పై చెట్లను నరికిన పట్టించుకోని ఫారెస్ట్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రియాంక కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్థిక కారణాలతో ఆత్మహత్య

– కుటుంబ పోషణకు భారంగా ఉందని కార్మికుని మృతి గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ పరలోకాలకు



**ప్రజా జ్యోతి రామాయంపేట జులై 12** చేస్తున్న కూలి పనికి సరైన ఆర్థిక వనరులు లభించడం లేదని కుటుంబ పోషణ భారంగా మారడంతో జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు రామాయంపేట పోలీసుల వివరాలు ప్రకారం రామాయంపేట మున్సిపల్ పరిధిలోని గొలుపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి భూమయ్య 44 సంవత్సరాలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రతిరోజు కూలి చేసి జీవించేవాడని కానీ 11వ తారీఖున తన సొంత ఇంట్లో బాత్రూంలోకి వెళ్లి తలుపు వేసుకొని తెలవని గడ్డి మందు తాగాడని తలుపు తీయని అరవడంతో తలుపు తెరిచిన భూమయ్య తాను గడ్డి మందు తాగాలని చెప్పడంతో అతని భార్య వినోద నార్సింగ్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు కానీ పరిస్థితి విషమించడంతో కొంపల్లి హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు మృతుడి భార్య వినోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్థిక కారణాలవల్ల ఆత్మహత్యకు పాల్పడ్డాడని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు.

# రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతిని ఉక్కు పాదంతో పని అణచివేయాలి







**- పోలీస్ ఎక్సైజ్ శాఖ ఉమ్మడిగా నిఘా పెట్టాలి**
**- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**
**- గౌడ్ అన్నలకు ప్రభుత్వ ప్రోత్సహం**
**- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 12(ప్రజాజ్యోతి) :** డ్రగ్స్ సంస్కృతిని సహించకుండా ఉక్కు పాదంతో అణిచివేయాలని రాష్ట్ర ప్రొబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసనసభ్యుడు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి జూపల్లి రామకృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కేసుల నమోదుతో కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలు ఎక్కడి నుండి సరఫరా అవుతుందనే విషయాన్ని పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఉమ్మడిగా కార్యాచరణ బద్ధంగా నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. అవసరం అనుకుంటే ఇతర రాష్ట్రాల సహకారం కూడా తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిధులను కేటాయించి చెరువు కట్టల మీద, గుట్టల పైన, కాలువల పక్కన ఈత, తాటి, ఖజురా వంటి చెట్లను పెంచేందుకు ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో మీసం 5 ఎకరాల్లో చెట్లను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న ఈ ప్రాంతం నుండి నీరా, కల్లును ఎగుమతి చేసే విధంగా ఎదగాలని మంత్రి తెలిపారు. కల్లు సేవించి మరణించిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు మూలంగా కూలి నాలి చేసుకుని పొట్ట నింపుకుంటున్న పేదలు బలి కాకూడదని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు విక్రయానికి పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి తెలిపారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... గౌడ్ అన్నల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి వనాలను పెంచేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు హాని కలిగించే సంఘటనపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కార్యాలయాలు నిర్వహించకుండా ఉండేదుగాను ఎక్సైజ్ శాఖకు అది నూతన పోతున్న భవనాలను నిర్మించుకోవడం శుభ సూచికమని ఆయన అన్నారు. కల్తీ కల్లు, మాదకద్రవ్యాల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... సమాజ నాశనానికి డ్రగ్స్ ఎంతో కీడును కలిగిస్తున్నాయన్నారు. పల్లెల్లో కూడా డ్రగ్స్ వ్యాపిస్తున్నాయన్నాయని వాటిని అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రిసార్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ నివారణకు అధికారుల కృషి చేయాలి అన్నారు. ముందుగా కార్యా లయ ఆవరణలో మంత్రి, సభాపతి, అధికారులతో కలిసి ఈత మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ్, సూపరింటెండెంట్ విజయ భాస్కర్, అదనపు కలెక్టర్ ఎం సుధీర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసు చంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ శాఖ సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 60 లక్షలతో చెంచు కాలనీలో బహుళార్ధక సాధక కేంద్రం

**- శంకుస్థాపన చేసిన శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 12(ప్రజా జ్యోతి):** చెంచు కాలనీ వాసుల నిమిత్తం బహుళార్ధక సాధక కేంద్ర భవనం నిర్మాణం చేస్తున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి చెంచు కాలనీలో ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద నిర్మించే బహుళార్ధక సాధక కేంద్రం (మల్టీ పర్పస్ సెంటర్) భవన నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... చెంచు కాలనీ వాసుల వివిధ అవసరాల నిమిత్తం రూ. 60 లక్షల వ్యయంతో బహుళార్ధక సాధక కేంద్రం భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణంతో చెంచు కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. భవన ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, ఆర్డీవో వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహానికి ప్రభుత్వ ప్రోత్సాహం

**- రూ 2లక్షల 50 వేల సహాయం అందజేసిన ఎమ్మెల్యే బీఎంఆర్**



**తాండూర్ జులై 12 ప్రజాజ్యోతి :** కులాంతర వివాహంతో ఆదర్శ దంపతులుగా నిలిచిన ఇద్దరు దంపతులకు ప్రభుత్వం ద్వారా రూ 2లక్షల 50 లక్షల సహాయం చేయడం జరిగిందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన హరిజన్ తుల్జారాం అనే వ్యక్తి తాండూర్ మండలం చెంగోల్ గ్రామానికి చెందిన గాయత్రి గత రెండు సంవత్సరాల క్రితం కులాంతర వివాహం చేసుకున్నారు. దీనికి గాను ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కోరుతూ దరఖాస్తు చేయగా ఆ కుటుంబానికి రూ.2లక్షల50 వేల రూపాయలు మంజూరు అయ్యాయని చెప్పారు. ఇట్టి ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో దంపతులిద్దరికి పట్టణ శివారలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులాంతరవాహం చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## సీఎంను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు

**- తుపాకుల అనిల్ కుమార్**



**తాండూర్ జులై 12 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తాండూర్ డివిజనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుపాకుల అనిల్ కుమార్ శనివారం రోజు హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్ కుమార్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యువత అత్యధికంగా ఓటర్ల జాబితాలో చేర్చడంతో పాటు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించినట్లు చెప్పారు.

## పిచ్చి కుక్క కాటుకు ప్రాణాలు వదిలిన ఆవు



**ధారూర్ జులై 12(ప్రజా జ్యోతి) :** ఓ పిచ్చి కుక్క కాటుకు ప్రాణాలు వదిలిన ఆవు.వివరాలోకి వెళ్ళితే మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులకు ఆవులు అంటే ఎంతో ప్రేమ సుమారు 80 ఆవులు ఉండగా అందులో ఒక్క ఆవు పిచ్చి కుక్క కాటుకు గురై శనివారం నాడు మరణించింది.దీంతో చనిపోయిన ఆవును గుంత తీసి అందులో పుడ్చారు.మిగిలిన ఆవులకు ఎలాంటి ప్రాణహానిక కలగకుండా వెటర్నరీ డాక్టర్ బాబ్జి రామ్,టీకాలు వేస్తామని తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

**: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ జులై 12(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొ రేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. జఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్క రించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళున్నామని తెలిపారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరు గుతున్న బోనాల పండుగ ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు.

## బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం..



**తిరుమలగిరి జులై 12 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షురాలు వెన్నెల ఆహ్వానించారు.ఈ మేరకు శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఆదివారం ఉదయం 8.30గంటలకు దాదాపు 150మంది మహిళా కళాకారులచే బన్సీలాల్ పేట లోని మెట్లబావి వద్ద నుండి బోనాలతో బయలుదేరి శ్రీ ఉజ్జాయిని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించనున్నట్లు ఆమె తెలిపారు.వైభవోపేతంగా జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని,ఈ వేడుకలను చూసేందుకు ప్రతిఒక్కరు తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు.

# విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి




**- ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి**
**- ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి**
**- జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్**

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 12(ప్రజా జ్యోతి):** విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులకు కృషి చేయాలని నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల శాసనమండలి సభ్యుడు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక సత్య భారతి గార్డెన్ లో పి ఆర్ టి యు తెలంగాణ వికారాబాద్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశాన్ని ఆ శాఖ వికారాబాద్ జిల్లా అధ్యక్షు కడియాల వేంకట చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి దోమ అమర్ నాథ్, అధ్యక్షుడు వెంకట్ రాం రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యుడు పింగళి శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పిఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులుగం ధామోదర్ రెడ్డిలతో కలిసి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపై జిల్లా అధ్యక్షుడు కడియాల వేంకట చంద్ర శేఖర్ రాష్ట్ర శాఖకు పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డులు, ప్రాథమిక పాఠశాలలో సంఖ్య పరమైన ఉపాధ్యాయ నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని ఎమ్మెల్సీకి వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలని పెండింగ్ లో ఉన్న బిల్లులను త్వరగా వచ్చేలా, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, స్కావేంజర్ల సమస్యలను సైతం, సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలకు పరిష్కారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్యను జీవిత చరిత్రను సినిమా రూపకంగా తెరపైకి



**అట్టడుగు వర్గాల నుండి నిర్మాతలుగా వస్తున్న ఏకైక చిత్రం దొడ్డి కొమరయ్య**

**పరిగి, జులై 12 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యను స్ఫూర్తిగా తీసుకొని ఆయన జీవిత చరిత్రను సినిమా రూపకంగా తెరపైకి తీసుకొచ్చే విధంగా నిర్మాణ కమిటీ చూస్తోంది.. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అట్టడుగు వర్గాల నుండి ప్రతి ఒక్కరూ నిర్మాతలుగా ముందుకు వస్తున్న ఏకైక చిత్రం దొడ్డి కొమరయ్య చిత్రం కావున అందరూ ఈ సినిమాను ఆశీర్వదించాలని కోరారు. ఇందులో భాగంగా డైరెక్టర్ సేనాపతి, దొడ్డి కొమరయ్య నిర్మాణ కమిటీ వికారాబాద్ జిల్లా కమిటీ చైర్మన్ బొమ్మరాస్ పేట మాజీ జెడ్పిటిసి జే దేశ్యా నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ వారి నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సినిమా పోస్టర్ విడుదల చేయడం జరిగింది. అనంతరం ర్యాలీగా వెళ్లి సభ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పలువురు మాట్లాడుతూ సినిమా రంగంలో ఇలాంటి నిజజీవిత పోరాటయోధుల జీవిత చరిత్రలను వెండితెరపై చూపిస్తున్న నిర్మాతలకు, సహనిర్మాతలు అయినటువంటి ప్రతి జిల్లా నుండి 26 మందిని సేకరించి దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను వెండితెరపై చూపించడానికి అహర్నిశలు కష్టపడుతున్న కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ సేనాపతి దొడ్డి కొమరయ్య నిర్మాణ కమిటీ చైర్మన్ దేశా నాయక్ సహ నిర్మాత తార్యాపవార్, దేశ నాయక్ నరసింహ నాయక్, రవి నాయక్, బలరాం నాయక్, తిరుపతి, రత్నయ్య, చింటు పవర్ తదితరులు పాల్గొన్నారు.



# కైసర్ నగర్ టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీలో 65 సెటర్ల వేలం పాట

**- ఆసక్తి కలిగిన వారు రూ. 30 వేలు డిడి రూపంలో డిపాజిట్ చేయాలి - టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు**







**కుత్బుల్లాపూర్, జులై 12 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలో గల కైసర్ నగర్ టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీలో ఈనెల 15 తారీఖున 65 షేటర్లు వేలంపాట జరగనున్నట్లు టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కె వలి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు తాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్కే వలి మాట్లాడుతూ ఈ వేలం పాట ఈనెల 15న జరుగుతుందని, ఈ వేలం పాటలో సొసైటీ సభ్యులే కాకుండా ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని అన్నారు. కైసర్ నగర్ టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ లో65 షటర్లు ఉన్నా యని, ఈ వేలం పాట పాడేవారు టు బిహెచ్కె హౌసింగ్ సొసైటీ పేరు మీద రూ.30000 వేలు డిడి రూపంలో కట్టి వేలంపాటలో పాల్గొనాలని అన్నారు. ఈ డిడి ని ఈనెల 14వ తారీకు వరకు కట్ట వచ్చునని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి. 9951335597, 70756774569, 9666699013, 7989154946, 9100906448.

## కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు ఎస్ జి ఎఫ్ అండగా ఉంటుంది




**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జులై. 12 .(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు ఎస్ జి ఎఫ్ యేళ్ళ వేళల అందుబాటులో వుంటూ కంటికి రెప్పలా కాపాడుతుందని ఎస్ జి ఎఫ్(శ్రీగణేష్ ఫౌండేషన్) నిర్వాహకుడు ముకుల్ అన్నారు. శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో బోయిన్ పల్లి పెన్షన్ లైన్ లో ఇటీవల ఉచిత కంటి పరీక్షలు చేయించబు వారిలో వైద్యుల సూచనమేరకు అవసరమైన 153 మందికి శనివారం పెన్షన్ లైన్ లోని వాలీబాల్ గ్రౌండ్ లో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని శ్రీగణేష్ ఫౌండేషన్ అద్వర్యం లో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కుమారుడు,ఎస్ జి ఎఫ్ నిర్వాహకుడు ముకుల్ ముఖ్యతిధులుగా ఫల్గుణి స్థానిక కంటోంమ్నెట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకుడు ముప్పిడి మధుకర్ లతో కలిసి కళ్ళజోళ్ళ పంపిణీ చేపట్టడం జరిగింది. అనంతరం ముకుల్ మాట్లాడుతూ సమాజ సేవతోనే సంతృప్తి వస్తుందని, మా నాన్నగారు చెప్పిన బాటలోనే పేద ప్రజలకు సహాయం చేయాలని నిర్ణయించుకున్నానని, తాను స్థాపించిన శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు ఇటీవల మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహించామని, వారిలో అవసరమైన వారికి ఈరోజు కళ్ళజోళ్ళ పంపిణీ చేపట్టామని, కళ్ళ ఆపరేషన్ అవసరమైన వారికి కూడా ఇటీవల కొంతమందికి ఆపరేషన్ చేయించామని తెలిపారు మిగతా వారికి కూడా ఆపరేషన్ అవసరమైతే చేపించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ ఫౌండేషన్‌కు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మారుతి గౌడ్, బల్వంత్ రెడ్డి, బంగారు సదానంద్ ,గుడ్డు తదితరులు పాల్గొన్నారు.

## పాత కాంగ్రెస్ నాయకులు కార్యర్తలు తిరిగి పార్టీలోకి వచ్చేలా కృషి చేయాలి

**- మైనం పల్లి హనుమత్ రావు**



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జులై. 12 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ ఎన్నికలు ఎపుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పార్టీ బలోపేతానికి ప్రతి ఒకరు కృషి చేయాలనీ మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంత్ రావు అన్నారు. బోయినపల్లి మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ఆనంద్ బాబు అద్వర్యం లో కంటోన్మెంట్ ఒకట వ వార్డ్ పరిధిలోని బోయినపల్లి లోగల రాము గౌడ్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అల్పాహార విందు సమావేశము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్కజ్గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంత్ రావు ఫల్గుణి కార్యకర్తలకు, యూవత కు పలు సూచనలు చేసారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ని కంటోన్మెంట్ లో మరింత పటిష్ట పరచడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని, అప్పుడే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. యూవత కాంగ్రెస్ పార్టీ లోకి రావడానికి వారితో మమేకమై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీ లోకి ఆకర్షించాలని నాయకులకు సూచించారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారిలో ఎక్కువ మంది ప్రస్తుతం వివిధ పార్టీలలలో ఉన్నారని, వీలైనంత ఎక్కువ మందితో మాట్లాడి, తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యకర్తలు ఎవరైనా ఇబ్బందుల్లో వుంటే పార్టీ ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు కార్యక్రమం లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, దండుగుల యాదగిరి, అనిల్ గౌడ్, రాముగౌడ్, పప్పి గౌడ్, టీంకు గౌడ్, వేణు తదితరులు పాల్గున్నారు.

## పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం

జగిత్యాల టౌన్,జూలై 12, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని స్థానిక ఓల్డ్ హైస్కూల్లో శనివారం రోజున పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు జమున ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల



అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారం ఇది మహిళల సౌభాగ్యానికి ఆరోగ్యానికి సూచికగా భావిస్తారు ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వలన అందం పెరగడమే కాకుండా వేడిని తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని వారన్నారు మరో ముఖ్య అతిథి జగిత్యాల రూరల్ మండల విద్యాధికారి గాయత్రి మాట్లాడుతూ పురాణాల ప్రకారం గోరింటాకు పెట్టుకోవడం వల్ల స్త్రీ సౌభాగ్యవంతురాలు అవుతుందని భర్తతో సంతోషంగా ఉంటుందని నమ్ముతారు గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయం ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అనిత వసంత రాణి రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షరాలు శశికళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వసంత చందన అనిత రాష్ట్ర కార్యదర్శిలు అనూజ జిల్లా నాయకులు ప్రశాంతి శ్రీదేవి పద్మ సరోజ అర్చన సునీత శ్రీలత మోహిని మునీంద్ర సువర్ణ ప్రశాంత్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ జగిత్యాల అధ్యక్షులుగా అడువాల లక్ష్మణ్

జగిత్యాల టౌన్, జులై 12,(ప్రజాజ్యోతి)

క్రెడై ( కాన్ఫడరేషన్ అఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా) జగిత్యాల చాప్టర్ సభ్యులు 2025 - 27 కాలానికి చాప్టర్ ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికలో



ప్రెసిడెంట్ గా అడువాల లక్ష్మణ్ ,చైర్మన్ గా బోగ వెంకటేశ్వర్లు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా చల్లా గోవర్ధన్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్లు గా రంగు గోపాల్, దాసరి మహేందర్, దీకొండ లక్ష్మీపతి, మానాల పుల్లయ్య,కార్యదర్శిగా బూస ఉమాపతి,కోశాధికారిగా పాంపట్టి రవీందర్ సహాయ కార్యదర్శులు గా అనంతుల శ్రీనాథ్, కాల్వ మధుకర్ రెడ్డి కార్యవర్గ సభ్యులుగా గుంటుక గోపి, మ్యానపురి రవి, కస్తూరి గంగాధర్, మెరుగు సత్యనారాయణ లు ఎన్నికయ్యారు. తాజా మాజీ క్రెడై జగిత్యాల ప్రెసిడెంట్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కోటగిరి అరవింద్, పల్లెర్ల రాజు తదితర సభ్యులు కొత్తగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు.

## ద గ్రావిటీ హైస్కూల్లో ఘనంగా బోనాల పండుగ

జగిత్యాల టౌన్,జూలై 12, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ లో ద గ్రావిటీ హైస్కూల్లో ఆషాడ బోనాల పండుగ సందర్భంగా పాఠశాలలో బోనాల పండుగను




చాలా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనాల పండుగ గొప్పతనం ఏర్పాటు చేసే విధానం మొదలైన అంశాల గురించి వివరించారు బోనం వండి సమర్పించారు. తర్వాత పిల్లలందరూ అమ్మవారుగా దర్శనమిచ్చిన విధానం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ టి.లక్ష్మీ నారాయణ కరస్పాండెంట్ సంధ్యారాణి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలను మరో సారి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

- **రైతుల యూరియా కొరతతోఅవస్థలు పడుతున్నారు.**
- **మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

జగిత్యాల్ టౌన్,జూలై 12, (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ ఘరానా మోసం. రాష్ట్రపతికి బిల్లును పంపి. రాష్ట్రంలో ఆర్డినెన్స్ డ్రామా!42 శాతం కోటా పై ఆర్డినెన్స్కు క్యాబినెట్ నిర్ణయ చట్టపరంగా చెల్లుబాటు కాదని తెలిసీ రేవంత్ సర్కారు దులిపేసుకునేయత్నం. ఆర్డినెన్సే పరిష్కారమైతే, అసెంబ్లీ తీర్మానమెందుకు చేశారు.?బీసీలకు 42శాతం కోటా అమలు చేయడానికి రాజకీయ చిత్తశుద్ధి అవసరం. రిజర్వేషన్ల మొత్తం 50 శాతం మించకుండా సుప్రీంకోర్టు విధించిన పరిమితి ఉన్నది. దాన్ని దాటితే తమిళనాడు తరహాలో 9.వ షెడ్యూల్లో చేర్చి, రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. కానీ ఇవేవీ చేయకుండా అసెంబ్లీ తీర్మానంతో కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకొన్నది. కేంద్రంపై ఒత్తిడి తేకుండా, ఆర్డినెన్స్ ఆటకు సిద్ధమైంది. ఆర్డినెన్సే పరిష్కారమని భావించినప్పుడు. అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేసినట్టు? రాష్ట్రపతికి ఎందుకు పంపినట్టు?స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు పంచాయతీరాజ్ చట్టం-2018కి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకురావాలని క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి సొంతంగా ఆర్డినెన్స్ ఇచ్చిన ఒక్క రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లు అమలు కాలేదు. చట్టబద్ధత లేని ఆర్డినెన్స్లు కోర్టుల్లో నిలబడవని తెలిసినా రేవంత్రెడ్డి ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తుండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నుంచి తప్పించుకునేందుకే ఈ కొత్త నాటకానికి తెరలేపింది. అలాగే రాష్ట్రంలో యూరియా కొరత. రైతుల అవస్థలు పడుతున్నారు. తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించిన



కేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసింది. ఈ వానకాలం సీజన్కు కేంద్రం నుంచి ఇప్పటివరకు 6.6 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉన్నది. ఇందులో 3.35 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిన కేంద్రం 3.25 లక్షల టన్నులకు కోత పెట్టింది. అంటే నాలుగు నెలల్లో రావాల్సిన యూరియాలో 50% కోత పెట్టింది. ఈ సమయానికి రాష్ట్రంలో సుమారు 5 లక్షల టన్నుల యూరియా నిల్వలు ఉండాలి. కానీ, 2.76 లక్షల టన్నులు మాత్రమే నిల్వ ఉన్నాయి. అంటే సగం నిల్వలకు కోత పడింది. ఈవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వైఫల్యంతో రాష్ట్రంలో యూరియా కొరత విలయతాండవం చేస్తున్నది. సబ్సిడీపై రూ.266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ.325కి ఎందుకు పెరిగింది?ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఒక్కో బస్తాను అన్ని ఖర్చులు కలిపి రైతులకు రూ.266కు విక్రయించాలి కానీ ఒక్కో బస్తాను రూ.350 నుంచి రూ.400 వరకు విక్రయిస్తున్నారు. కేసీఆర్ పాలనలో సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నారు. అసలు కొరత ఎందుకు వస్తున్నది? దీనికి పరిష్కారం ఏమిటి? వంటి అంశాలపై లోతైన పరిశీలన చేశారు. ఏప్రిల్, మేలోనే కేంద్రంతో, కంపెనీలతో చర్చలు జరిపి. డబ్బులు చెల్లించి ఎరువులు కొనుగోలు చేశారు. యూరియా కొరత రాకుండా నాడు కేసీఆర్ రాష్ట్రంలో బఫర్స్టాక్ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి. ఆ మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్స్టాక్ను మూడు లక్షల టన్నులకు తగ్గించినట్టు తెలిసింది. దీంతో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. తెలంగాణ రాక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉండేవని, కెసిఆర్ గారు 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నిర్మించారు. పెండింగ్ బిల్లుల కోసం ఆందోళన బాటలో సర్పంచ్ లు తమ పదవీ కాలం ముగిసి ఏడాదిన్నర గడుస్తున్నా ఇప్పటికీ బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు ఏడాదిన్నరగా కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నపాలు, విజ్ఞప్తులు, అప్పుడప్పుడు నిరసనలు వ్యక్తం చేస్తూ వచ్చారు ఒక్కో గ్రామంలో లక్షల్లోనే పెండింగ్ బిల్లులు ఉన్నాయని, మైనర్ పంచాయతీల్లో కనీసంగా 4 లక్షల నుంచి 6 లక్షల వరకు, మేజర్ పంచాయతీల్లో 30 లక్షల నుంచి 40 లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉందని, కొన్ని పెద్ద పంచాయతీల్లో అయితే 60 లక్షల నుంచి 70 లక్షలకు మించి బకాయిలు ఉన్నాయి. బీఆర్ఎస్ పాలనలో పల్లెలు ప్రగతి పథంలో పరుగులు తీశాయని, కాంగ్రెస్ సర్కారు వచ్చాక పల్లెల్లో ప్రగతి కుంటుపడింది. బీఆర్ఎస్ హయాంలో అనేక గ్రామాలు అవార్డులు సాధించాయని,నేడు అవార్డుల్లో గ్రామాలు వెనుకంజలో ఉండడం బాధాకరం గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతినెలా రూ. 275 కోట్లు, ఏటా రూ.3330 కోట్ల నిధులు ఇచ్చింది. నేడు పల్లెల్లో పారిశుధ్యం లోపించి చెత్త కుప్పలుగా దర్శనమిస్తున్నాయి, మరోవైపు పంచాయతీలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం లో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెల్లో మొత్తం రూ. 13,528 కోట్లను ఖర్చు చేశారు. తెలంగాణ పల్లెలకు 13 జాతీయ అవార్డులు రాష్ట్రపతి చేతులమీదుగా ఆయా స్థానిక సంస్థల ప్రతినిధులు అందుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పారిశుధ్య కార్మికులు ఆరు నెలలుగా జీతాలు లేవు. గతంలో ప్రభుత్వం లో ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ను అందజేశారు. కానీ దాంట్లో డిజిల్ పోయడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు పై సంబరాలు...

### ప్రముఖుల చిత్రపటాలకు పాలాభిషేకం..
### సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం...
### రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి...
### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల జులై 12 ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు క్యాబినెట్ ఆమోదం పొందడం శుభసూచకమన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కృషివల్లే ఇది సాధ్యపడిందని ఇందుకు సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ కోరుట్ల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రోసిడింగ్



విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు 9 రోజుల వ్యవధిలోనే తొమ్మిది కోట్ల రైతుబంధు వేయడం జరిగిందన్నారు అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా 21 వేల కోట్ల రైతు రుణమాఫీ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిందన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప గడచిన పది సంవత్సరాల్లో ఇంత పెద్ద మొత్తంలో పత్రాలు అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వసీం, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షుడు నయీమ్,వాసిద్,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

చొప్పదండి, జూలై 12(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు మంత్రి మండలి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించుటకు ఆర్డినెన్స్ తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బిసి అభ్యర్థులను గెలిపించి నిబద్ధతో పరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మాజీ చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్,మారం శ్రీనివాస్,పేరుక శ్రీనివాస్,హన్మంతు రెడ్డి,మచ్చ రమేష్,అనుమాండ్ల సత్యం పెద్ది శ్రీనివాస్,పాలురి ప్రసాద్,కొట్టే చంద్రయ్య,



ఎంపీపీ వొల్లల కృష్ణహరి,మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్,ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్,కడారి శంకర్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్, తొడేటి డేవిడ్,మావురపు రాములు, దూస కైలాషపతి,నేరుమట్ల మల్లేశం,మార్కెట్ డైరెక్టర్ లు ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్,పతిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్, కళ్యాణపు శ్రీనివాస్ నల్లాల అఖిల్,చన్ పాషా,బండారి రాజేష్,చాంద్ పాషా,నెల్లి సంతోష్ బోడిగె తిరుపతి, పిట్టల వెంకటేష్,నూనె శేఖర్, రవీందర్ రెడ్డి,నూనె చందు,రాజన్నల తిరుపతి,వెల్మ తిరుపతి రెడ్డి ,నరుకుల్ల గంగరాజు,చీకట్ల గంగారాజు,జక్కుల జనార్దన్,జహంగీర్, రజాక్ నాయకులు కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## ఎక్కడి చెత్త అక్కడే.. పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

- **కాంగ్రెస్ పాలనలో తిష్ట వేసిన సమస్యలు**

**గ్రామాలవైపు కన్నెత్తిచూడని అధికారులు**

- **ప్రభుత్వం మొద్దు నిద్ర మాని పల్లెలపై కన్నెత్తి చూడాలి**
- **చొప్పదండి మాజీ ఎమ్మెల్యేసుంకె రవిశంకర్**

చొప్పదండి, జూలై 12(ప్రజా జ్యోతి):

వర్షాకాలంలో పొంచి ఉన్న వ్యాధులు,నిధులు లేక భారంగా మారిన ట్రాక్టర్ల నిర్వహణ,నిలిచిపోయిన ఇంటింటి చెత్త సేకరణ వల్ల జనం ఇబ్బందులు పడుతున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూగ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపో యిందని,కాంగ్రెస్ పాలనలో పల్లెలు సమస్య లతో సతమతమవుతున్నాయని విమర్శించారు. నిధులు రాక,పాలక వర్గాలు లేక గ్రామ పంచాయతీల్లో అభి వృద్ధి కుంటుపడి పాలన అస్త వ్యస్తంగా మారిందని అన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని, పూర్తిభారం పంచాయతీ కార్యదర్శులపైనే పడిందని, ప్రభుత్వం నుంచి రూపాయి కూడా రాకపోవడంతో కార్యదర్శులు సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని వాపోయారు. ఇంటింటి చెత్త సేకరణ సైతం లేకపోవడంతో పల్లె జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిశుభ్రతే లక్ష్యంగా చెత్త సేకరణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని పంచాయతీలకు ట్రాక్టర్లను కొనుగోలు చేసిందని,గ్రామ జనాభాకు అనుగుణంగా ట్రాక్టర్తోపాటు ట్రక్కు, ట్యాంకర్ను సైతం అందించమనిపచ్చదనం-పరిశుభ్రతకు నిలయంగా గ్రామాలను తీర్చిదిద్దేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలిచ్చాయని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చెత్త సేకరణ వ్యవస్థ కుప్పకూలిందని,గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయని, ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతోపంచాయతీలకు ట్రాక్టర్ల నిర్వహణభారంగా మారిందని అన్నారు. ఇంతకాలం నెట్టుకొచ్చిన కార్యదర్శులు సైతం చేతులెత్తేయడంతో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం గ్రామాల్లో చెత్త సేకరణ కూడా చేయించలేకపోవడంతో రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మరమ్మతులు చేయించలేక..నియోజకవర్గం లో అన్నిచోట్ల చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొనుగోలు చేశామన్నారు. వాటికి సంబంధించి కిస్తీలు ప్రతినెలా రూ.6 నుంచి రూ.12 వేల వరకు చెల్లించాల్సి ఉండగా పంచాయతీల్లో నిధులు లేక ఏడాదినర్ధం గా పెండింగ్లో ఉన్నాయని,ట్రాక్టర్లు తీసుకొని ఐదేండ్లు కావడంతో తరచూ మరమ్మతులకుగురవుతున్నాయి. వాటిని బాగు చేయించాలంటే రూ.20 వేల రూ.30 వేల వరకు ఖర్చవుతుండడంతో పంచాయతీలకు భారంగా మారిందన్నారు. కనీసం డీజిల్ కూడా డబ్బులు లేక కొన్ని పంచాయతీల్లో వారానికి, పది రోజులకు చెత్త సేకరిస్తుండగా మరికొన్ని పంచాయతీల్లో ట్రాక్టర్లనుమూలనపెట్టారన్నారుఅస్తవ్యస్తంగా పారిశుధ్యంబీఆర్ఎస్ హయాంలో పల్లెప్రగతి ద్వారా 20 రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలువల్లో పూడికతీతలు, పిచ్చిమొక్కలు తొలగించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా పల్లెప్రగతినిపట్టించుకోకపోవడంతో పల్లెపాలనఅస్తవ్యస్తమైందని, ప్రకృతి వనాలు, హరితహారంలో నాటిన మొక్కలు సైతం నీరు లేక మోడుబారిపోయాయి. వర్షాకాలం వచ్చినప్పటికి అధికారులు పల్లెల వైపు కన్నెత్తి చూడకపోవడంతో డ్రైనేజీల్లో మురుగునీరు పారుతూ ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలుతాయేమోనని భయపడుతున్నారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడం, మురుగునీరు రోడ్డుపై ప్రవహిచడం, రోజుల తరబడి వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో పందులు, కుక్కలకు ఆవాసాలుగామారిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్యం సమస్యను పరిష్కరించాలని, పల్లెప్రగతి పనుల ద్వారా పనులు చేపట్టి పల్లెలను బాగు చేయాలని కోరుతున్ననిఅన్నారు. ఏడాదికిపైగా బిల్లులు అందలేదని,సర్పంచుల పదవీకాలం పూర్తయిన తర్వాత బిల్లులు అందక కార్యదర్శులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ఒకపక్క బోరు మోటార్లు బాగు చేయించడం, పైప్లైన్ లీకేజీలకు మరమ్మతును చేయించడం చేశారు. ఎఫ్డీఎఫ్ నిధులు వస్తాయని అధికారులు చెప్పడంతోపనులు చేయించి ఏడాదికాలంగా కార్యదర్శులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మాని పల్లెలపై కన్నెత్తి చూడాలని అన్నారు.

## వాసవి ఆలయంలో గోరింటాకు పండగ ఉత్సవాలు

చొప్పదండి, జూలై 12 (ప్రజా జ్యోతి):

చొప్పదండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాడం మాసమును పురస్కరించుకొని గోరింటాకు పండుగ నిర్వహించారు. గౌరీ పూజలు చేసి అమ్మవారికి గోరింటాకు సమర్పించి మహిళలు అందరూ తమ అరచేతులకు ధరించుకున్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భజన మండలి సభ్యుడు, ఉత్తమ గాయకుడు, చీకట్ల లచ్చయ్య, హనుమాన్ల రాజేశం, హనుమాండ్ల సుధాకర్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలి

- **నాణ్యమైన పామాయిల్ మొక్కలను మాత్రమే రైతులు నాటేలా చర్యలు**
- **నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించాలి**
- **పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలి**
- **జిల్లాలో వక్క తోట సాగుకు ప్రయోగాత్మకంగా చర్యలు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు,శనివారం కొణిజెర్ల మండలం,అంజనాపురం గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.ఆయిల్ పామ్ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతుల సందేహాలను శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్ నివృత్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ సౌకర్యం త్వరితగతిన ఏర్పాటు చేయాలని,ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను వివరిస్తూ పంట విస్తీర్ణం పెరిగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటే సమయంలో తప్పనిసరిగా గుంతలు 2 ఫీట్ల వరకు తవ్వాలని అన్నారు.ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ నుంచి నాణ్యమైన మొక్కలను మాత్రమే రైతులకు అందించాలని,నర్సరీలో ఉన్న లోపాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పామాయిల్ మొక్కల నాణ్యతను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.పామాయిల్ ఫ్యాక్టరీ నవంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలని అన్నారు.రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.ఫ్యాక్టరీ త్వరగా ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉపాధి లభించడంతో పాటు ప్రభుత్వానికి, రైతులకు ఆదాయం అధికంగా లభిస్తుందని అన్నారు.సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా సీడ్ ఫ్యాక్టరీ లేదని, మన దగ్గర ఏర్పాటు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దావోస్ లో ఒప్పందం చేసుకున్నారని,అవసరమైన భూమి రైతులకు ఎటువంటి నష్టం లేకుండా సేకరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.మన దగ్గర రెండు,మూడు ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేస్తే మల్టీ నేషనల్ కంపెనీలో పని చేస్తే లభించే ఆదాయం కంటే ఎక్కువ సంపాదించే ఆస్కారం ఉంటుందని అన్నారు. ఆధునిక సాంకేతిక వినియోగిస్తూ పామాయిల్ దిగుబడి పెరిగేలా చూడాలని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వక్క మొక్కలు నాటామని అన్నారు. మన దగ్గర పొలాలలో వక్క తోటలు పండించడానికి ప్రయోగాత్మకంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల కాలంలో లక్షా ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశామని అన్నారు.మే నెలలో కురిసిన వర్షాలతో కొంత మంది రైతులు పంట సాగు ప్రారంభించారని, ప్రస్తుతం వారికి ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు సరఫరా చేసేందుకు నిర్ణయించి నేడు విడుదల చేశామని అన్నారు.రైతులు వరి కు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం తాను వక్క తోట సాగు చేస్తున్నానని, ఈ పంట 60 సంవత్సరాల పాటు దిగుబడి ఇస్తుందని, తన సాగు బాగా జరిగితే మిగిలిన రైతులకు కూడా ఈ పంట విస్తరించేలా ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు జరిగిన పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమం విజ్ఞాన వేదికగా ఉపయోగపడిందని అన్నారు. పామాయిల్ పంట సాగు సంబంధించి చేసే పొరపాట్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి క్లుప్తంగా వీడియోలు తయారు చేసి వాట్సప్,యూట్యూబ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.పామాయిల్ పంటకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరని, ప్రస్తుత వానాకాలం సీజన్ లో 7500 ఎకరాలలో పామాయిల్ పంట విస్తరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 4 వేల ఎకరాల్లో పామాయిల్ పంట విస్తీర్ణం చేశామని, మరో 3 వేల ఎకరాల్లో పంట విస్తీర్ణకు



హార్టికల్చర్,వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్న వారి ఇబ్బందులను మంత్రి ఆదేశాలు మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఆదాయం పెంచే పంటల వైపు రైతులు దృష్టి సారించాలని,మన దగ్గర ఆదర్శవంతమైన రైతులు ఉన్నారని, మంచి పంటల సాగుకు మనం ముందుంటూ ఇతర ప్రాంతాలకు ఆదర్శవంతంగా ఉండాలని, పామాయిల్ సాగులో రైతులకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులు నమ్మకంతో పామాయిల్ పంట సాగు చేస్తున్నారని, చిన్నకారు రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని, రైతులు నష్టపోకుండా చూసుకోవాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు.రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సహాయ,సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని,ఇప్పటికే 18 సంవత్సరాలు గడిచిందని,ఫ్యాక్టరీ ప్రారంభం ఇంకా ఆలస్యం చేయవద్దని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి ప్రోత్సాహంతో తాను కూడా 25 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ పంట పై అవగాహన కార్యక్రమాలు రెగ్యులర్ గా పెట్టాలని అన్నారు.తిరుమలాయపాలెం మండలంలో రైతులు పామాయిల్ వైపు ఆసక్తి చూపుతున్నారని, ఆ ప్రాంతానికి నాగార్జున సాగర్, భక్త రాందాసు నుంచి సాగు నీళ్ళు వస్తాయని,సీతారామ ప్రాజెక్టు కూడా లింక్ అవుతుందని పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని, ఇక్కడ పెద్ద ఎత్తున పామ్ ఆయిల్ పంటలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.పామాయిల్ పంట సాగు సబ్సిడీ విడుదల, డ్రిప్ ఏర్పాటుకు ఎటువంటి లిమిట్ పెట్టకుండా ఉండాలని అన్నారు. 5 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో కూడా ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, కొణిజర్ల మండల తహసీల్దార్ అరుణ, విద్యుత శాఖ అధికారులు,సంబంధిత శాఖ అధికారులు,శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్,గోద్రెజ్ అగ్రోవెట్ ప్రతినిధులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు,ప్రజాప్రతినిధులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు

- **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
- **ఖమ్మం వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి శనివారం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ వై.ఎస్సార్ నగర్ లో వన



మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 2 ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు రెగ్యులర్ గా వాటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డు కిరువైపులా,డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. ప్రజలకు,వాతావరణానికి ఉపయోగపడని మొక్కలు గతంలో నాటే వారని,నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్ లో పంటనిచ్చే ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటుతున్నామని అన్నారు.రోడ్డు మీడియన్ లలో వేసిన కోనోకార్పస్ మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందని వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పూర్తి స్థాయిలో తొలగించామని, వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు,కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు,అటవీ,సంబంధిత శాఖల అధికారులు,లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజుల్లో.. ఇంటికే ఓటరు కార్డు

**కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం**
**ఓటరు నమోదును ప్రోత్సహించడానికి సరికొత్త మార్గం**

భద్రాచలం ,జూలై 12,ప్రజాజ్యోతి : ఓటరు గుర్తింపు కార్డు ఇక నుంచి దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే నేరుగా ఇంటికే రానుంది. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడంతో పాటు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోం ది. ఇందులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని వినియోగించుకుంటూ ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 15 రోజుల్లోనే ఇంటికే ఓటరు గుర్తింపు కార్డు అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో యువతను చైతన్యపర్చేందుకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

మార్పులు, చేర్పులు కూడా...

ఇదివరకే ఓటరుగా నమోదై జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు దర ఖాస్తు చేసుకున్న వారికి సైతం 15 రోజుల్లోనే ఇంటికే ఓటరు కార్డు పంపించనున్నారు. ఇప్పుడు ఉన్న సిస్టమ్ ప్రకారం ఓటర్లకు ఎల క్ట్రోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు చేయడానికి నెలకు పైగా సమయం పడుతుంది. దీని కోసంకేంద్ర ఎన్నికల సంఘం నూతన ప్రామాణిక నిర్వ హణ విధానాన్ని ప్రవేశపెట్టింది.

## దరఖాస్తు ఎలా చేసుకోవాలి?

. 18 ఏళ్లు నిండి ప్రతి ఒక్కరూ ఈసీఐ గవర్న మెంట్ ఇన్ వెబ్సైట్లోకి వెళ్లి తమ ఫోన్ నం బర్, ఈ-మెయిల్ ఐడీతో సైన్ అప్ కావాలి. క్రియేట్ చేసిన అకౌంట్ పై క్లిక్ చేసి తన పేరు, పాస్వర్డ్ నమోదు చేయాలి. తర్వాత పాస్వర్డ్ నిర్ధారించాలి.

సైన్ అప్ అయిన ఈ-మెయిల్ ఐడీకి ఓటీపీ వస్తుంది. దానిని ఎంట్రీ చేసి అందులో ఓటరు వివరాలు నమోదు చేసుకోవాలి. తర్వాత మొబైల్ నంబర్, పాస్వర్డ్ నమోదు చేసి ఓటీపీతో లాగిన్ అవ్వాలి.



కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారు ఫామ్-6తో వ్యక్తిగత వివరాలు, అడ్రస్ తదితర వివరాలు నమోదు చేసి అందులో పేర్కొన్న ధ్రువపత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలి. అనంతరం మరోసారి వివరాలను సరిచూసుకుని సబ్మిట్ చేయాలి.

మార్పులు, చేర్పుల కోసం ఫామ్ -8, ఓటరు పేరు తొలగించుకునేందుకు ఫామ్-7 నింపాలి.

ట్రాక్ అప్లికేషన్ స్టేటస్ పై క్లిక్ చేస్తే దరఖాస్తు చేసిన సమయంలో ఎస్ఎంఎస్ వచ్చిన రెఫరెన్స్ నంబర్ను నమోదు చేసి సబ్మిట్ చేస్తే అప్లికేషన్ స్టేటస్ ఎంతవ రకు వచ్చిందో తెలుస్తుంది.

అర్హులు ఓటరుగా నమోదు కావాలి: దామోదర్ రావు , ఆర్ డి ఓ , భద్రాచలం అర్హులు ఓటరుగా నమోదు కావాలి. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి. కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారికి 15 రోజుల్లోనే గుర్తింపు కార్డు రానుంది.

# అక్రమ నిర్మాణం తొలగింపు

ఇల్లెందు, జులై 12, ప్రజాజ్యోతి:

పట్టణంలోని 18 వ వార్డులో గల దోబీ ఘాట్ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన స్థలంలో అక్రమ కట్టడాలు కట్టారని రజక సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారులకు



ఫిర్యాదు చేయడంతో శనివారం మున్సిపల్ సిబ్బంది కట్టదాలను తొలగించారు. దోభీ ఘాట్ కోసం కేటాయించినందున ఉన్నతాధికారులు ఆదేశం మేరకు మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు.

# నెరవేరిన ఏజెన్సీ ప్రాంత దశాబ్దాల కల

**-ఎమ్మెల్యే చొరవతో ఆర్టీసీ బస్సు ప్రారంభం**

ఇల్లెందు, జులై 12, ప్రజాజ్యోతి:

దశాబ్దాల కాలంగా ఏజెన్సీ ప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణం కోసం పడరాని పాట్లు పడ్డారు. మండలంలోని సర్వే తండాకు చెందిన ప్రజలు ఇల్లందు నియోజకవర్గ కేంద్రానికి వచ్చేందుకు ప్రైవేటు వాహనాలు దిక్కయ్యేవి. ఈ క్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చోరవతో శనివారం టీజీ




ఆర్టీఎస్ బస్సును ప్రారంభించడం జరిగింది. దింతో ఏజెన్సీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత కొన్ని ఏళ్లుగా బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సులను నడపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు జానీ, సువర్ణపాక సత్యనారాయణ, తాటి భిక్షం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు, కార్యకర్తలు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# మనం చేసే పని.... పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి. మంత్రి తుమ్మల

**రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి.....మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

రఘునాథపాలెం ప్రజా జ్యోతి

గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, శనివారం రఘునాథపాలెం మండలం కె.వి. బంజరలో కెవి బంజర నుండి క్రొత్త తండా క్రాస్ రోడ్డు వరకు ఎస్.టి.ఎస్.డి.ఎఫ్. నిధులు ఒక కోటి 30 లక్షల అంచనాతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ. గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, మనం చేసే పని పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను గ్రామ ప్రజలు పర్యవేక్షించాలని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామంలో గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలను ఎంపిక చేసి వారికి 5 లక్షల రూపాయల సహాయం అందించి సొంత ఇళ్ళు నిర్మాణం చేసే విధంగా అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆనాడు బిఆర్ఎస్ శిలాఫలకాల కే సాధ్యం... అభివృద్ధిలో నిల్..... ఎమ్మెల్యే రాగమయి.

**మార్నింగ్ వాక్ తో సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే.**

**లబ్ధిదారులకు ఇందిరమ్మ మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే.**

సత్తుపల్లి జూలై12(ప్రజా జ్యోతి).

పదేళ్లు పరిపాలించిన బి.ఆర్.ఎస్ పార్టీ శిలాఫలకాలకే పరిమితమైందని,అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం పట్టణంలోని ఒకటో వార్డులో మార్నింగ్ వాక్ లో ప్రజల ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకొని, మీకు ఏమేమి అవసరం, ఏమీ లోటు ఉన్నది,ఏమి కావాలి ఇంటింటికి తిరుగుతూ వారితో మాట్లాడుతూ సమస్యలను అప్పటికప్పుడే అధికారుల దృష్టికి తీసుకెళ్లే పరిష్కరించే విధంగా మార్నింగ్ వాక్ చేశారు. వార్డులో గల నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటో వార్డు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని,బి ఆర్ ఎస్ పార్టీ శిలాఫలకాల తో మొదట ర్యాంకు ఉందని, అభివృద్ధికి జీరో స్థాయిలో ఉందని కేవలం పేపర్లో వార్తల్లో మాత్రమే వచ్చిందని తెలియజేశారు. ప్రజలకు ఇష్టమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ఏర్పడిన రెండు సంవత్సరాల లోపు నిరుపేదలకు ప్రతి గడపగడపకు సంక్షేమ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ప్రభుత్వం అయినా వచ్చిన రెండు సంవత్సరాలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిందంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. ప్రజలకు ఏ లోటు లేకుండా అందుబాటులో ఉ



ంటూ,వారి స్థితిగతులను తెలుసుకొని వారి దగ్గరికి వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నానని అన్నారు. గత మున్సిపల్ కాలంలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్న నాధుడే కరువయ్యాడని, ప్రస్తుతం ప్రతి గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నానని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల సహాయ సహకారాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు నడిపిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు. 23వ వార్డులోని సమస్యలను పరిశీలించి కచ్చితంగా వారికి పరిష్కారం చూపుతానని,ఎంతో మెజారిటీ నాకు చూపించి, గెలిపించిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను 16,21 వార్డుల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. తొలి విడతలో సత్తుపల్లి నియోజకవర్గానికి అత్యధిక ఇండ్లు మంజూరు చేసైనామని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాన్ని అందించే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు, తోట సుజలా రాణి,మందపాటి పద్మజ్యోతి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, గఫర్,కమల్ పాషా, దూదిపాళ్ల రాంబాబు, ఆంగోతు రామారావు,షరీఫ్, రఫీ యునిస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,అధికారులు ఉన్నారు.

## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

మొదటిపేజీ తరువాయి..

సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.



లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు- అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు- చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు- చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ-వి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.

## వాణిజ్య పంటలతో లాభాలు గడించాలి

మొదటిపేజీ తరువాయి..

'మెగా ఆయిల్ పామ్ ఎ÷-లాంటేషన్ డ్రైవ్' ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఆయిల్ పామ్ సాగు విషయంలో రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలన్నారు. రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని మంత్రి తుమ్మల చెప్పారు. భూసేకరణ పక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా వక్క మొక్కలు నాటామని తెలిపారు. మే నెలలో కురిసిన వర్షాలతో పంటసాగు ప్రారంభించిన రైతులకు ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టు-కు నేడు విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు దండుకొనే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్‌లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని



విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్‌లకు సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు- దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# భారీ బ్లాక్ మెయిలింగ్ దందా గుట్టు రట్టు

- రౌడీ షీటర్ రోహిత్ షిండే, మహారాష్ట్ర యావత్ మాల్ కానిస్టేబుల్ నీడలో వాహనాల వద్ద బ్లాక్మెయిలింగ్ పాల్పడుతున్న ముఠా
- 11 మందిపై కేసు నమోదు, నలుగురి అరెస్ట్, కీలక నిందితులు పరారీ, వారిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు
- నెల నెల లక్షల్లో వసూలు, వాహన యజమానులను డబ్బు ఇవ్వకుంటే చంపేస్తామని బెదిరిస్తున్న ముఠా
- భారీ కుంభకోణం బట్టబయలు చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం
- మహారాష్ట్ర పోలీసు కానిస్టేబుల్ సందీప్ కీలకంగా వ్యవహరిస్తూ ముఠా నాయకత్వం వహిస్తున్న వ్యక్తి
- బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలి
- వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో జులై 12, (ప్రజా జ్యోతి): భారీ బ్లాక్ మెయిలింగ్ దందా ను పోలీసులు గుట్టు రట్టు చే శారు. రౌడీ షీటర్ రోహిత్ షిం డే మహారాష్ట్ర యావత్ మాల్ కానిస్టేబుల్ నీడలో వాహనాల వద్ద మూఠా బ్లాక్ మెయిల్ కు పాల్పడుతుందని, ఈ మూఠా సభ్యులైన 11 మందిపై కేసు నమోదు చేసి నలుగురిని అరె స్టు చేసినట్లు, కీలక నలుగురు నిందితులు పరారీలో ఉన్నార ని వారిని పట్టుకోవడానికి ప్ర త్యేక బృందం ఏర్పాటు చేసిన ట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ తెలిపారు. జిల్లా పోలీసు బృందం భారీ కుంభకోణం పట్ట బయలు చేసిందని మహారాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ సందీప్ కీల కంగా వ్యవహరిస్తూ మూఠాకు నాయకత్వం వహిస్తున్నాడని ఎస్పీ తెలిపారు.బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాల ని ఆయన సూచించారు. వివరాలు ఇలా ఉ న్నాయి నేరడిగొండ కు చెందిన చేతన్ అఖిల్ మహాజన్ ఐపీఎస్ వివరాలను తెలియజేస్తూ, నేరెడిగుండ ప ట్టణం లో 11 మందిపై కేసు న మోదు చేసి, నలుగురిని అదు పులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరి గిందని తెలిపారు. యావత్ మాల్ జిల్లా కానిస్టేబుల్ సందీప్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తూ పశువుల అక్రమ రవాణాను ని ర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కు సంబంధించిన రోహిత్ షిం డే అనే రౌడీషీటర్ జిల్లాలో కీల కంగా వ్యవహరిస్తూ నేరేడిగొండ కు సంబంధించిన చేతన్ కు మార్, అన్వేష్, పట్టణంలోని మజార్, ఆనంద్ మొత్తం 11 మంది పై నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన ట్లు తెలిపారు. చట్ట వ్యతిరేకం గా దందాలకు పాల్పడి బెదిరిం పులకు పాల్పడిన వారిపట్ల క ఠిన చర్యలు



సింగ్, జంగిలి అన్వేష్, ఇచ్చో డ కు చెందిన మసీద్ ఆనంద్, ఆదిలాబాద్ కు చెందిన మహ మ్మద్ మజార్ లు ప్రస్తుతం అరెస్టు అయిన వారిలో ఉ న్నా రని ఎస్పీ తెలిపారు.తెలంగాణ వీరు ప్రధా నంగా పశువుల అక్రమ రవా ణాను ఆదిలాబాద్ గుండా రా ష్ట్రాల మీదుగా తరలించేందు కు ముఠాగా ఏర్పడి వాహనా లను తనిఖీ చేస్తూ వాహన య జమానులు డ్రైవర్ల





మహారాష్ట్ర రాష్ట్రాల గుండా కొనసాగే జాతీయ రహదారి 44 గుండా ప్రయాణించే అక్ర మంగా తరలించే పశువుల వా హనాల వద్ద బ్లాక్మెయిలింగ్ దం దాలకు పాల్పడుతూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న భారీ కుంభకోణాన్ని జిల్లా పోలీ సులు బట్టబయలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వద్ద బెది రింపులకు పాల్పడుతూ డబ్బు లు వసూలు చేయడం, లేని యెడల వారిపై దాడులు, పోలీ సులకు ఫిర్యాదులు చేస్తామం టూ బెదిరింపులకు పాల్పడు తూ ఉన్నారని తెలిపారు. అక్ర మ దందాను ముఠా సభ్యులు వ్యాపారంగా నిర్వహిస్తున్న వి షయాన్ని తెలియజేశారు. ము ఖ్యంగా ఈ ముఠా సభ్యులలో మహారాష్ట్ర









పశువుల అక్రమ రవాణా చేస్తున్న వారిపై బెదిరింపులకు పాల్పడడం, ఇ దివరకే కుమ్మక్కైన అక్రమ ర వాణా వారిని అడ్డుకోకుండా మామూళ్లను వసూలు చేస్తూ ఉన్న విషయాన్ని తెలియజేశా రు. వీరికి సహకరించిన టు వంటి నలుగురు ముఠా సభ్యు లను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరి గిందని తెలిపారు. ముఠా స భ్యుల వివరాలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బా ధితులు ఎవరైనా జిల్లా పోలీ సు యంత్రాంగాన్ని నిర్భయం గా సంప్రదించాలని వారికి తగి న న్యాయం చేస్తానని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ హామీ ఇ చ్చారు. ఈ కార్యక్రమంలో ఇ చ్చోడ సీఐ బండారి రాజు, నేరే డిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమరావు పేరిట స్మారక ట్రస్ట్

### -ఢిల్లీ సంతాప సభలో నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 12 (ప్రజా జ్యోతి): ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు దివంగత కె.విక్రమరావు పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్ ఆఫ్ ఇండియా భవన్ లో దివంగత విక్రమరావు సంతాపసభ జరిగింది. ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో విక్రమ రావు స్మారక ట్రస్ట్ ఏర్పాటు ప్రకటన చేశారు.అదేవిధంగా విక్రమరావు జీవిత విశేషాలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలతో కూడిన చిత్రాలు,విశిష్టతలతో కూడిన చరిత్ర పుస్తకాన్ని ముద్రించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన శ్రీ గోపాల్ మిశ్రా ప్రసంగిస్తూ... పాత్రికేయ ప్రియతమ నాయకుడు విక్రమ్ రావు మృతి పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ, భారతీయ జర్నలిజం నిజాయితీ గల సంప్రదాయాలను కాపాడుకోవడానికి పాత్రికేయులు విక్రమ్ రావు మార్గదర్శకత్వాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రస్తుత మీడియా దృశ్యం మన ముందున్న ఒక విచిత్రమైన పరిస్థితిని ప్రతిబింబిస్తుందని, భారతీయ వార్తాపత్రికల విశ్వసనీయత, బహుశా తన 40 సంవత్సరాలకు పైగా జర్నలిజంలో అత్యల్ప స్థాయిలో ఉందన్నారు.

ఈ కంటెంట్ కనుమరుగై, గొప్ప విజయాల గురించి కల్పిత వార్తలతో భర్తీ చేయబడిందన్నారు. పాకిస్తాన్‌లోని విలువల్లేని వార్తా సంస్థలతో అబద్ధాలను వ్యాప్తి చేయడంలో ప్రైవేట్ ఎలక్ట్రానిక్ ఛానెల్ లు పోటీ పడుతున్నాయని, పాకిస్తాన్‌లో మీడియా యూనిఫాం కింద ఉందని, భారతదేశంలో అలా లేరని, మన మీడియా యజమానుల్లో ఎక్కువ శాతం స్వార్థపరులున్నారని అన్నారు. ఈ సంతాప సభలో ఐఎఫ్ డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విపిన్ దులియా, ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, పి.పరమేశ్వర రావు, కార్యదర్శులు పులిపలుపుల ఆనందం, శాంత కుమారి, విశ్వదేవ్ రావు, కోశాధికారి రజత్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్,బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, బి.రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కంతేటి రమాదేవి, మహ్మద్ రఫీ,వర్కింగ్ కమిటీ సభ్యులు హసీబ్ సిద్దిఖి(యూపీ), బెనుధర్ పాండ,ఇందుకాంత్ దీక్షిత్ తదితరులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన నాయకులు పాల్గొని దివంగత విక్రమ రావుకు నివాళులర్పించారు.







# సెప్టెంబర్ లో జైపూర్ లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

### -జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి
### -ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ డిమాండ్

న్యూఢిల్లీ, జులై 12 (ప్రజా జ్యోతి): దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ రెండవ వారంలో రాజస్థాన్ లోని జైపూర్ లో నిర్వహించాలని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. మీడియా సంస్థల వివాదాలు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది. దేశవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ కు అధికారాలు కల్పించాలని సమావేశం కోరింది.శనివారం ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ లో జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు దివంగత కే. విక్రమ్ రావు మరణం కారణంగా ఐఎఫ్ డబ్ల్యూజే లో ఏర్పడిన అధ్యక్ష స్థానాన్నిభర్తీ చేయడానికి త్వరలో ఎన్నికల ప్రక్రియకు వెళ్లాలని వర్కింగ్ కమిటీ సమావేశం నిర్ణయించింది. యూనియన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారిని నియమించి ఫెడరేషన్ నియమావళి ప్రకారం నూతన కార్యనిర్వాహక వర్గాన్ని వర్కింగ్ కమిటీని, జాతీయ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు ఫెడరేషన్ లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా సమావేశం అభిప్రాయపడింది. తన జీవితకాలంలో ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కే. విక్రమరావు చేసిన కృషిని సమావేశం కొనియాడింది. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలపై సమావేశంలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ లు, జర్నలిస్టుల రక్షణ చట్టం,జాతీయ పెన్షన్ స్కీం తదితర అంశాలపై చర్చించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, పి. పరమేశ్వర రావు, కార్యదర్శులు విశ్వదేవ్ రావు, పులిపలుపుల ఆనందం, శాంతకుమారి, కోశాధికారి రజత్ కే మిశ్రా,వర్కింగ్ కమిటీ సభ్యులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఎల్గొయి ప్రభాకర్, సల్మాన్ ఖాన్, హసీబ్ సిద్ధిఖి, సుధీర్ మధూకర్ తదితరులు పాల్గొన్నారు.



## కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

### కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు
### వీటిని అభినందించలేకపోతున్న బీఆర్ఎస్
### పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,జూలై12(ప్రజాజ్యోతి): కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్ల అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు పక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967